




19 సూర్య నేటి దినపత్రిక
www.suryaa.com
వ వసంతంలోకి ...
రంగారెడ్డి
వికారాబాద్
మేడ్చల్
మంగళవారం 28 అక్టోబర్ 2025; పేజీలు 12


## కెసిఆర్ మైనార్టీల సంక్షేమానికి అనేక పథకాలను సృష్టించాడు

- బిబీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ రామారావు
- బిజుబ్లీహిల్స్ ఎన్నికల్లో మైనార్టీలు కాంగ్రెస్ పార్టీకి తగిన బుద్ధి చెబుతారు

6 లో






# చిక్కిన లక్కు...!

- మద్యం షాపుల లక్కీడ్రా పూర్తి
- వ్యాపారులను వరించిన అదృష్టం
- జన జాతరను తలపించిన మల్లికా కన్వెన్షన్ హాల్
- లక్కీ డ్రాకు హాజరైన భారీగా జనం
- నిండిపోయిన కన్వెన్షన్ హాల్
- ఉక్కపోతతో ఉక్కిరిబిక్కిరి
- జిల్లాలో 249 మద్యం దుకాణాలకు డ్రా
- మద్యం దుకాణాల కేటాయింపు
- అరకొర సౌకర్యాలు అవస్థల్లో వ్యాపారులు



సరూర్‌నగర్ ఎక్సైజ్ యూనిట్‌లో లక్కీ డ్రా తీస్తున్న జిల్లా కలెక్టర్ సి. నారాయణరెడ్డి

2 లో


















సూర్య
2
మంగళవారం
28 అక్టోబర్

## మాజీ ఎమ్మెల్సీ కుటుంబాన్ని పరామర్శించిన సీఎం రేవంత్ రెడ్డి



జల్ పల్లి, మేజర్ న్యూస్ (అక్టోబర్ 27):రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోమవారం రాత్రి, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల జమాత్ ఉలెమా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్సీ మౌలానా హాఫీజు పీర్ షబ్బీర్ కుటుంబాన్ని పరామర్శించారు. రాష్ట్ర కమిటీ చైర్మన్ గా పనిచేసి, ముస్లిం మైనారిటీ వర్గాల సంక్షేమం కోసం, విద్యా రంగ అభివృద్ధికి విశేష కృషి చేసిన మౌలాన హఫీజ్ ఇటీవలే అనారోగ్య కారణాలతో మరణించారు. జల్ పల్లి మున్సిపాలిటీ పరిధిలోని షాహినగర్ లో ఉన్న హఫీజ్ పీర్ షబ్బీర్ నివాసానికి వెళ్లి, వారి కుటుంబ సభ్యులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పరామర్శించి, సంతాపం తెలిపారు. ఈ కార్యక్రమంలో మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు ఉన్నారు.



# చిక్కిన లక్కు..!



వ్యాపారులతో కిటకిటలాడుతున్న మల్లికా కన్వెన్షన్ హాల్

- మద్యం షాపుల లక్కీ డ్రా పూర్తి
- వ్యాపారులను వరించిన అదృష్టం
- జన జాతరను తలపించిన మల్లికా కన్వెన్షన్ హాల్
- లక్కీ డ్రాకు హాజరైన భారీగా జనం
- నిండిపోయిన కన్వెన్షన్ హాల్ ఉక్కపోతతో ఉక్కిరి బిక్కిరి
- జిల్లాలో **249** మద్యం దుకాణాలకు డ్రా, మద్యం దుకాణాల కేటాయింపు
- అరకొర సౌకర్యాలు, అవస్థల్లో వ్యాపారులు




శంషాబాద్ ఎక్సైజ్ యూనిట్‌లో లక్కీ డ్రా తీస్తున్న జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాస్

రంగారెడ్డి, మేజర్ న్యూస్ (అక్టోబర్ 27) : లక్కు చిక్కింది.. షాపు దక్కింది.. మద్యం టెండర్లకు లక్కీ డ్రా ఉత్కంఠ భరితంగా సాగింది. దుకాణాలకు టెండర్లు వేసిన వారంతా వారి అదృష్టాన్ని పరీక్షించుకున్నారు. 2025-27 సంవత్సర నూతన మద్యం పాలసీ మేరకు జిల్లాలోని మద్యం దుకాణాల కేటాయింపు ప్రక్రియ డ్రా ద్వారా నిర్వహించారు. సోమవారం ఉదయం 11 గంటలకు సరూర్‌నగర్ ఎక్సైజ్ యూనిట్‌ను జిల్లా కలెక్టర్ సి. నారాయణరెడ్డి, శంషాబాద్ ఎక్సైజ్ యూనిట్‌ను అదనపు కలెక్టర్ శ్రీనివాస్ ప్రారంభించారు. లక్కీ డ్రా కార్యక్రమం పారదర్శకంగా కొనసాగింది. లక్కీ డ్రా ప్రక్రియను ఫోటో, వీడియో చిత్రీకరించారు.. పాసులు జారీ చేసిన వారని మాత్రమే లోపలికి అనుమతించారు. హాల్ లోపలికి సెల్‌ఫోన్లను నిషేదించారు. సెల్‌ఫోన్ల కోసం ప్రత్యేకంగా కౌంటర్‌ను ఏర్పాటు చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల సమయం కావడంతో వ్యాపారులంతా సిండికేట్‌గా మారి ఒక్కో దుకాణానికి 20-30 వరకు టెండర్లు వేసి దుకాణాలను దక్కించుకున్నారు. శంషాబాద్‌లోని మల్లికా కన్వెన్షన్ హాల్లో ఉదయం 11 గంటల నుంచి రాత్రి వరకు లక్కీడ డ్రాను నిర్వహించారు. జిల్లాలోని సరూర్‌నగర్, శంషాబాద్ ఎక్సైజ్ సూపరిండెంట్ పరిధిలోని 249 మద్యం షాపులకు మొత్తం 16,381 దరఖాస్తులు వచ్చాయి. దీని ద్వారా ప్రభుత్వానికి రూ.491.43 కోట్ల ఆధాయం సమకూరింది. శంషాబాద్ ఎక్జైజ్ సూపరిండెట్ పరిధిలో 111 మద్య షాపులకు 8,536 దరఖాస్తులు రాగా అందులో పురుషులకు సంబంధించి 71,85 ఉండగా మహిళలకు సంబంధించి 1,351 ఉన్నాయి. అలాగే సరూర్‌నగర్‌లోని 138 మద్యం షాపులకు గాను 7,845 దరఖాస్తులు వచ్చాయి. ఇందులో 6,113 పురుషులు, 1,732 మహిళలు దరఖాస్తు చేసుకున్నారు. డ్రాలో ఎంపికైన వ్యాపారులకు మద్యం దుకాణాలను ఎంపిక చేశారు. ఈ కార్యక్రమంలో సరూర్‌నగర్ ఎక్సైజ్ సూపరిండెంట్ ఉజ్వలరెడ్డి, శంషాబాద్ ఎక్సైజ్ సూపరిండెంట్ కృష్ణ ప్రియ, తదితరులు పాల్గొన్నారు.



మల్లికా కన్వెన్షన్ హాల్లోకి వెళ్లేందుకు యత్నిస్తున్న వ్యాపారులు

### అరకొర సౌకర్యాలు.. అవస్థల్లో వ్యాపారులు..

మల్లికా కన్వెన్షన్‌హాల్ మొత్తం జన జాతరను తలపించింది. హాలు లోపల జనాలు, ఆరు బయట ఎక్కడ వాహనాలతో నిండి పోయింది. వాహనాలు పార్కింగ్ చేసుకునేందుకు స్థలం కరువైంది. మల్లికా కన్వెన్షన్ హాలులో శంషాబాద్, సరూర్‌నగర్ ఎక్సైజ్ యూనిట్లను వేర్వేరుగా ఏర్పాటు చేశారు. దరఖాస్తు దారులతో కన్వెన్షన్ హాల్ కిటకిట లాడింది. సుమారు 20 వేలకు పైగా జనాలు రావడంతో కన్వెన్షన్ హాల్ కిటకిట లాడింది. పెద్ద మొత్తంలో వ్యాపారులు, వారి వెంట కుటుంబ సభ్యులు, స్నేహితులు హాజరయ్యారు. వచ్చిన వ్యాపారుల సంఖ్యకు అనుగుణంగా సౌకర్యాలు ఏర్పాటు చేయలేకపోయారు. కన్వెన్షన్‌హాలు బయట టెంట్ ఏర్పాటు చేసి కుర్చీలు వేశారు. కానీ వేసిన కుర్చీలు ఏ మూలకు సరిపోలేవు... టెంట్ చిన్నదిగా ఉండటంతో వ్యాపారులు ఎండకు నిలబడ్డారు. భాను భగ్గుమనడంతో జనాలు చెట్ల కిందకు పరుగులు తీశారు. తాగేందుకు నీటి సౌకర్యం ఏర్పాటు చేసినప్పటికీ.. నీరు సరిపోలే. అక్కడికి వచ్చిన వ్యాపారులు ఆకలికి అలమటించారు. దరఖాస్తుకు రూ. 3 లక్షలు తీసుకున్నప్పటికీ.. కనీసం భోజనం పెట్టక పోవడంతో వ్యాపారులు మండి పడ్డారు. ఉచిత భోజనం లేకుండా పోయింది. హోటల్ దారులు అక్కడ వ్యాపారం చేసుకున్నారు మటన్, చికెన్ బిర్యాని, పప్పు అన్నం డబ్బులు తీసుకుని వడ్డించారు.



ఆరుబయట ఎండకు కూర్చున్న వ్యాపారులు

## విద్యార్థుల చేత త్రివర్ణ పతాక ప్రదర్శన - బాలాపూర్ పోలీసులు, మీర్ పేట్ పోలీసులు

- "పోలీసు అమరవీరుల చిత్రపటాలకు ఘన నివాళితో పూల మాలలు సమర్పణ" - " మీర్ పేట్ ఎస్హెచ్ఓ ఆధ్వర్యంలో పోలీసుల బృందాల ప్రభావవంతమైన ర్యాలీ.." - "అమరవీరుల త్యాగాలు చిరస్మరణీయాలు"






బాలాపూర్, మేజర్ న్యూస్ (అక్టోబర్ 27): దేశ సేవలో ప్రాణాలను అర్పించిన పోలీసు అమరవీరుల స్మరణార్థం సోమవారం ఏసీపీ నేతృత్వంలో మీర్‌పేట్ పోలీసు స్టేషన్ ఎస్ హెచ్ ఓ శంకర్ కుమార్ నాయక్, బాలాపూర్ ఎస్ హెచ్ ఓ సుధాకర్ లా ఆధ్వర్యంలో ఘనంగా "పోలీసు అమరవీరుల దినోత్సవం" నిర్వహించారు.

ఈ సందర్భంగా మీర్‌పేట్ చౌరస్తా నుండి ప్రశాంతినగర్ వరకు, అదేవిధంగా బాలాపూర్ పోలీస్ స్టేషన్ నుండి మల్లాపూర్ చౌరస్తా వరకు పోలీసు అధికారులు, సిబ్బంది, విద్యార్థులు, స్థానిక ప్రజలు భారీగా పాల్గొని విద్యార్థుల చేత త్రివర్ణ పతాకం ప్రదర్శించి అమరవీరుల చిత్రపటాలకు పూలమాలలు సమర్పణ చేసి, పోలీస్ బృందాలు నినాదాలతో ర్యాలీ నిర్వహించారు.

ర్యాలీలో పాల్గొన్న పోలీసులు జై జవాన్.. జై పోలీస్, అమరవీరుల త్యాగాలు స్ఫూర్తి" వంటి నినాదాలతో వీధులన్నీ మార్మోగించారు.

ర్యాలీ సమయంలో వీరమరణం పొందిన పోలీసు సిబ్బందిని స్మరించుకుంటూ పుష్పాంజలులు ఘటించారు. ఈ కార్యక్రమాన్ని పర్యవేక్షించిన మీర్‌పేట్ పోలీస్ స్టేషన్ ఎస్ హెచ్ ఓ శంకర్, బాలాపూర్ ఎస్హెచ్ఓ సుధాకర్ దేశ భద్రత కోసం తమ ప్రాణాలను త్యాగం చేసిన అమరవీరులు మనందరికీ స్ఫూర్తి ప్రదాతలు అని పేర్కొన్నారు. ఈ ర్యాలీ ద్వారా యువతలో దేశభక్తి, సేవా భావం పెంపొందించడమే లక్ష్యమని ఆయన తెలిపారు. ర్యాలీలో స్థానిక విద్యాసంస్థల విద్యార్థులు, ఉపాధ్యాయులు, మీర్ పేట్ ఎస్సైలు శ్రీనివాస్ రెడ్డి, రాజశేఖర్, బాలాపూర్ ఎస్సైలు, ప్రజలు ఉత్సాహంగా పాల్గొన్నారు.

# బాధితులకు న్యాయం చేయడమే ధ్యేయం

● రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య ● ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుల్లో అధికారులు పూర్తి నిబద్ధతతో వ్యవహరించాలి


సమావేశంలో మాట్లాడుతున్న చైర్మన్ బక్కి వెంకటయ్య

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (అక్టోబర్, 27):**
రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుల్లో బాధితులకు పూర్తి న్యాయం జరిగేలా అధికారులు నిబద్ధతతో కృషి చేయాలని రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య సూచించారు. సోమవారం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో ల్యాండ్ సర్వీస్ ప్రత్యేక నిధి మరియు అట్రాసిటీ కేసులపై సమీక్షా సమావేశం జరిగింది. ఈ సమావేశానికి డీసీపీ కోటిరెడ్డి, అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి, డిఆర్ఓ జేవల్బీ హరిప్రియ తదితర అధికారులు హాజరయ్యారు.

**పెండింగ్ కేసులు త్వరగా పరిష్కరించాలి:**
జిల్లాలో పెండింగ్‌లో ఉన్న ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుల పురోగతిపై చైర్మన్ వెంకటయ్య ఏసీపీ స్థాయి అధికారులను అడిగి వివరాలు తెలుసుకున్నారు.

పెండింగ్‌లో ఉన్న కేసులను త్వరితగతిన పరిష్కరించాలని, బాధితులకు నిబంధనల మేరకు నష్టపరిహారం అందేలా చర్యలు తీసుకోవాలని ఆయన ఆదేశించారు. అట్రాసిటీ కేసుల పరిష్కారంలో అన్ని శాఖల మధ్య సమన్వయం ఉండాలని ఆయన సూచించారు.

**మేడ్చల్ జిల్లా రాష్ట్రంలో అగ్రస్థానంలో..:**
రెండు పడక గదుల ఇండ్ల కేటాయింపులో మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా రాష్ట్రంలో అగ్రస్థానంలో నిలవడం పట్ల హర్షం వ్యక్తం చేసిన చైర్మన్ బక్కి వెంకటయ్య, ఈ విజయానికి కారణమైన అధికారులు, పోలీసుల కృషి ప్రశంసనీయం అని అన్నారు. తదుపరి లబ్ధిదారుల జాబితాలను త్వరగా సిద్ధం చేయాలని ఆయన సూచించారు.

**"మానవసేవే మాధవసేవ – సమాజమే దేవాలయం":** "మానవసేవే మాధవసేవ, సమాజమే దేవాలయం, పేదవాడే దేవుడు" అనే విలువలను గుర్తుంచుకుని "నేను" కాకుండా "మనం" అనే భావంతో ముందుకు సాగితేనే సమాజం అభివృద్ధి చెందుతుందని చైర్మన్ బక్కి వెంకటయ్య తెలిపారు.

ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుల్లో బాధితులకు న్యాయం చేయడం ప్రతి అధికారికి బాధ్యతగా భావించాలని ఆయన పిలుపునిచ్చారు.

ఈ సమావేశంలో ఆర్డీవో మల్కాజిగిరి టి. శ్యాంప్రకాష్, ఆర్డీవో కీసర కేవీ ఉపేందర్ రెడ్డి, జిల్లా ఎస్సీ డెవలప్‌మెంట్ అధికారి జి. వినోద్ కుమార్, జిల్లా ఎస్టీ డెవలప్ మెంట్ అధికారి ఎన్. పద్మజ, పిడిఎస్సీ కార్పొరేషన్ బాబు మోజస్, డిఐసిడీ జీఎం వినయ్ కుమార్, హౌసింగ్ పిడి పివి రమణమూర్తి,జిల్లాలోని ఏసీపీలు తదితర అధికారులు పాల్గొన్నారు.


ఎస్సీ, ఎస్టీ రాష్ట్ర చైర్మన్‌కు స్వాగతం పలుకుతున్న అదనపు కలెక్టర్, డీసీపీ కోటి రెడ్డి

## పాలిషింగ్ యూనిట్ గోదాంలో రేషన్ బియ్యం

టాస్క్‌ఫోర్స్ పోలీసుల దాడులతో 300 క్వింటాళ్ల రేషన్ బియ్యం పట్టివేత





**యాలాల మేజర్ న్యూస్:(అక్టోబర్ 27)** ప్రభుత్వం పేదలకు పంపిణీ చేసిన రేషన్ బియ్యాన్ని ఓ వ్యాపారి గుట్ట గుట్టలుగా గుట్టుగా నిల్వ చేసినట్లు పక్కా సమాచారం అందుకున్న టాస్క్ ఫోర్స్ పోలీసుల బృందం ఆ గుట్టును రట్టు చేసింది.సుమారు 300 క్వింటాళ్ల రేషన్ బియ్యం బస్తాలను స్వాదీనం చేసుకున్నారు.సివిల్ సప్లయ్ టాస్క్ ఫోర్స్ యాలాల పోలీసులు తెలిపిన ప్రకారం బాణాపూర్ గ్రామనికి చెందిన మహేష్ అనే వ్యక్తి తాండూరు పట్టణం హైదరాబాద్ రోడ్డు మార్గంలో బషీర్ మీయా తాండాకు వెళ్లే కమాన్ సమీపంలో యాసర్ అర్ఫాత్ అనే వ్యక్తికి చెందిన పాలిషింగ్ యూనిట్ వద్ద ఉన్న గదుల్లో రేషన్ బియ్యం నిల్వ ఉంచినట్లు సమాచారం అందింది. సివిల్ సప్లయ్ టాస్క్ ఫోర్స్ బృందం దాడులు నిర్వహించగా గదిలో బస్తాలను గుర్తించారు.వాటిని పరిశీలించగా 300 క్వింటాళ్ల వరకు ఉన్నట్లు గుర్తించారు. డీటీ గణపతి ఫిర్యాదు మేరకు బియ్యం నిల్వ ఉంచిన మహేష్ పై కేసు నమోదు చేసినట్లు యాలాల పోలీసులు తెలిపారు.

# దిగుబడి తగ్గిన తెల్ల బంగారం ...

● భారీ వర్షాలకు పంట నష్టం
● దిగుబడి లేక ఒక్క సారికే పత్తి పూర్తి
● పెట్టుబడులు కూడ వచ్చె నమ్మకం లేదంటున్న రైతన్నలు


పంట పోలాల నుండి పత్తి తీస్తున్న కూలీలు

**పెద్దేముల్,మేజర్ న్యూస్ (అక్టోబర్ 27):**
పత్తి దిగుబడి భారీగ తగ్గింది . కురిసిన భారీ వర్షాలకు పత్తి పంటలను ముంచేశాయని ,యాభై శాతం దిగుబడి రావడం లేదని రైతన్నలు వాపోతున్నారు. పంట దిగుబడి లేకపోవడంతో దళారుల్లో పోటి నెలకోంది. రానున్న రోజుల్లో పత్తి ధరలు మరింత పెరిగే అవకాశం ఉన్నట్లు మార్కెట్ వర్గాలు అంచనలు వేస్తున్నాయి.గతంలో ఈ ప్రాతంలో పత్తి జిన్నింగ్ మిల్లులు లేక పోయిన సమయంలో దళారులు మహరాష్ట్రకు అధికంగా తరలించేది.ప్రస్తుతం జిన్నింగ్ మిల్లులు ఏర్పాటు కావడం, దిగుబడి తగ్గడంతో ఇప్పటికే జిన్నింగ్ మిల్లుల యజమానులు దళారులను ఆశ్రయిస్తున్నట్లు తెలస్తుంది.ఇప్పటి నుండే దళారులు రైతులను వలలో వేస్తున్నారు.తప్పుడు తుకాలు తీసుకోని గ్రామాలల్లో వహణాలు తీసుకోని రైతులకు టోపి పెడుతున్నారు.

అతివృష్టి, అనావృష్టితో సుమారు మూడేళ్ల నుండి రైతన్నలు నష్టాలకు గురవుతున్నారు.కురిసిన భారీ వర్షాలకు పత్తితో పాటు కంది పంటలు కూడ పాడయ్యాయి.గత మూడేళ్ల నుండి రైతులు పత్తి పంటను అధికంగా సాగుచేస్తున్నారు.పెద్దేముల్ మండలంలో సుమారు 10వేల ఎకరాలకు పైగ రైతులు పత్తి పంటను సాగుచేసినట్లు తెలస్తుంది.గత రెండు సంవత్సరాల నుండి భారీ వర్షాలు కురియడంతో కోన్ని పంటలకు పెట్టుబడులు రాని పరిస్థితి ఉందని పలు గ్రామాల రైతులు అంటున్నారు.పత్తి మార్కెట్లో డిమాండ్ ఉన్నా, దిగుబడి లేదని అంటున్నారు. ఎకరా పోలంలో సుమారు 15నుండి 19 క్వింటాళ్ల దిగుబడి రావలసి ఉండగా మూడు నుండి నాలుగు క్వింటాళ్ల దిగుబడి రావడం లేదని అంటున్నారు.గత ప్రభుత్వం సీసీఐ ద్వార రూ.5,725 ధర నుండి మొదలు కోని ప్రస్తుతం ప్రభుత్వం రూ.8 వేలకు పైగ మద్దతు ధరకు పెంచింది. పత్తి పంటకు మండలంలో అనువైన నేలలు ఉన్నా, భారీ వర్షాలకు దిగుబడి భారీగ తగ్గిందని రైతన్నలు అంటున్నారు.

**ఒకే కోతల్లో పూర్తి ...**
పత్తి పంట మూడు సార్లు కోతకు వచ్చెది. ప్రస్తుతం ఒకే కోతల్లో పూర్తి అవుతుందని రైతులు అంటున్నారు.గత ఏడాది కంటే ఈ ఏడాది పెట్టుబడులు కూడ అధికంగా అయ్యాయని మండలంలోని నాగులపల్లి, గాజీపూర్, పెద్దేముల్, మంబాపూర్, రుద్రారం, గోపాల్‌పూర్, ఆత్కూర్, హన్మాపూర్‌తో పాటు పలు గ్రామాల రైతులు అంటున్నారు.దిగుబడి తగ్గడంతో కనీసం పెట్టిన పెట్టుబడులు వస్తే చాలని రైతులు దేవతలను మొక్కుతున్నారు.దానిక తోడు కూలీల ధరలు కూడ భారీగ పెరుగడంతో ఉన్న పంటలు కూడ వారికే సరిపోతాయని అంటున్నారు. పంటలను సాగుచేయడం కంటే పోలాలను కౌలుకు వేసి ఇవ్వడం చాల బాగుందని రైతులు అంటున్నారు. దానికి తోడు ప్రభుత్వం సకాలంలో రైతు బందు వేయక పోవడంతో వ్యవసాయం భారంగా మారుతుందని రైతులు అంటున్నారు.దీంతో ప్రతి ఏటా పంటలు నష్టపోవడంతో అప్పులు తప్ప మరో మార్గం లేదని చెబుతున్నారు.

## చిన్న నిర్లక్ష్యమే పెద్ద ప్రమాదం

● తెగిపడిన విద్యుత్ తీగలు
● స్పందించని విద్యుత్ శాఖ అధికారులు



**మేడ్చల్,మేజర్ న్యూస్ (అక్టోబర్,27):**
మేడ్చల్ మండలంలోని ఎల్లంపేట మున్సిపాలిటీ పరిధిలోని డబిల్‌పూర్ వార్డు కార్యాలయ పరిధిలో బద్రుక కాలేజ్ సమీపంలో చెట్టు కొమ్మ విరిగి విద్యుత్ వైర్లపై పడిపోవడంతో తీగలు తెగి నేలపై పడ్డాయి. రోడ్డుకి అతి సమీపంలోనే విద్యుత్ తీగలు పడిపోవడంతో స్థానిక ప్రజలు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఆ ప్రాంతంలో ప్రతిరోజూ వాహనాలు, పాదచారులు, పశువులు సంచరిస్తుండటంతో ఎప్పుడైనా ప్రమాదం సంభవించే అవకాశం ఉందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. స్థానికులు ఈ విషయాన్ని పలుమార్లు విద్యుత్ శాఖ అధికారుల దృష్టికి తీసుకువెళ్లినప్పటికీ ఇప్పటివరకు ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం పట్ల అసంతృప్తి వ్యక్తమవుతోంది. ప్రమాదం సంభవించేలోపే అధికారులు తక్షణమే తీగలను సరిచేయాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

**PLOT FOR SALE**
బొమ్మలరామారం మండలం బొమ్మల రామారం గ్రామం పరిధిలో 388గజాల స్థలం అమ్మకంకు ఉన్నది. ఈ యొక్క స్థలంకు గాను ఉత్తరం 25fts, తూర్పుకు 20 fts రోడ్డు కలిగి ఉంది. ఇందుకు గజం ధర 12వేలు కలది. ఆసక్తి కలిగిన వారు ఈ కింది నెంబర్లకు సంప్రదించగలరు.
Contact :
9705313938,
7729056099,
9666028374.

# శృంగేరి పీఠాధిపతిని కలిసిన ఎమ్మెల్యే

చేవెళ్ల, మేజర్‌న్యూస్ (అక్టోబర్ 27): శృంగేరి పీఠాధిపతి విధిశేఖర భారతీ స్వామిని సోమవారం హైదరాబాద్‌లోని శంకర్ మఠంలో చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య మర్యాదపూర్వకంగా కలిసి ఆశీర్వాదం పొందారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ....ఆధ్యాత్మిక మార్గదర్శకులు సమాజంలో నైతిక విలువలను,సత్యం, ధర్మం, సేవాభావాన్ని నెలకొల్పడంలో పీఠాధిపతులు కీలకపాత్ర పోషిస్తారన్నారు. శృంగేరి పీఠం మన దేశ సంస్కృతి, సనాతన సంప్రదాయాల పరిరక్షణలో అమూల్యమైన సేవలందిస్తుందన్నారు. స్వామీజీ ఆశీర్వాదంతో ప్రజాసేవలో మరింత నిబద్ధతతో పనిచేస్తానని ఎమ్మెల్యే కాలె యాదయ్య తెలిపారు. ఆయనతో పాటు ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.



## రహదారుల పక్కన ప్రమాదకరంగా మారిన కంపచెట్లు తొలగించాలి

- పట్టించుకునేవారు లేక ప్రమాదకరంగా అప్పారెడ్డిపల్లి నుండి దొడ్లపహాడ్, నాగిల్ల, కొల్కులపల్లి, మాడ్గులకు వెళ్ళే రహదారులు
- రహదారులకిరువైపులా కంపచెట్లతో తరుచూ ప్రమాదాలకు గురవుతున్న వాహనదారులు
- సమస్య పరిష్కారానికై ప్రజావాణిలో వినతిపత్రం అందజేసిన తెలంగాణబ్లాక్‌వాయిస్ అధ్యక్షులు గోవింద్ శ్రీధర్, గ్రామనాయకులు



మాడ్గుల, మేజర్‌న్యూస్ (అక్టోబర్ 27): మాడ్గుల మండలం అప్పారెడ్డిపల్లి నుండి తూర్పున మాడ్గుల, పడమర దొడ్లపహాడ్, ఉత్తరాన నాగిల్ల, దక్షిణాన ఫకీరాతాండ, వాల్యతాండ, ఈశాన్య దిశగా వున్న కొల్కులపల్లికి వెళ్ళే రహదారులు గతకొంత కాలంగా పట్టించుకునేవారు లేక రోడ్లకు ఇరువైపులా కంపచెట్లు ప్రమాదకరంగా మారి వాహనదారులు, ప్రయాణీకులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నట్లు అప్పారెడ్డిపల్లికి చెందిన తెలంగాణ బ్లాక్ వాయిస్ అధ్యక్షులు గోవిందు శ్రీధర్ తెలిపారు. ఈ మేరకు తమ గ్రామ రహదారుల పక్కన ప్రమాదకరంగా మారిన కంపచెట్లను తొలగించేలా చర్యలు చేపట్టాలని కోరుతూ సోమవారం రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజావాణిలో ఏఓ సునిల్‌కు వినతిపత్రం అందజేసినట్లు ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా తమ వినతిపై స్పందించిన అధికారులు సమస్య పరిష్కారానికి ఆర్‌అండ్ బి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, జిల్లా పంచాయతి అధికారులకు పంపినట్లు గోవిందు శ్రీధర్ వివరించారు. ప్రజావాణిలో వినతిపత్రం అందజేసినవారిలో తనతో పాటు మాజీ వార్డుసభ్యులు, నాయకులు పందుల మహేష్, కురుమిద్ద శివ, పులికంటి కుమార్, గుండాల మల్లేష్, పల్లేటి వినోద్ తదితరులు ఉన్నట్లు తెలంగాణ బ్లాక్‌వాయిస్ అధ్యక్షులు శ్రీధర్ తెలిపారు.

## ఉత్తమ ప్రిన్సిపాల్‌గా ప్రశంసాపత్రం అందుకున్న విష్ణుప్రియ



కందుకూరు, మేజర్‌న్యూస్ (అక్టోబర్ 27): ఉద్యోగ నిర్వహణలో అంకిత భావంతో విధులు నిర్వహించిన మోడల్ స్కూల్,కళాశాల ప్రిన్సిపల్ విష్ణుప్రియకు ఉత్తమ ప్రిన్సిపల్‌గా ప్రశంసపత్రం అందుకున్నారు. ఈ మేరకు సోమవారం విద్యా కమీషనర్ నవీన్ నికోలస్ శాలువాతో సన్మానించి,ప్రశంసా పత్రం అందించారు. కందుకూరు మండలం నేదునూరు తెలంగాణ ఆదర్శ పాఠశాల,కళాశాలలో ప్రభుత్వం తీసుకవచ్చిన విద్యావిధానాలు సక్రమంగా అమలు చేస్తు ,విద్యార్థుల విద్యా శ్రేయస్సు, సమగ్రమైన అభివృద్ధి చేయడం గుర్తించారు. విద్యార్థులకు విద్యాశాఖ అందిస్తున్న వనరుల మద్దతుతో విద్యార్థులను విజయంవైపు నడిపించడం వంటి అంశాలను పరిగణ లోని తీసుకుని,విద్యార్థుల భవిష్యత్‌ను రూపొందించడంలో కీలకపాత్ర పోషిస్తున్న ప్రిన్సిపల్‌గా గుర్తించి కమీషనర్ నికోలస్, మోడల్ స్కూల్ అడిషనల్ డైరెక్టర్ శ్రీనివాసా చార్యులు ప్రశంస ప్రతం అందించి అభినందించారు. ఈసందర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ.. విద్యాభివృద్ధికి,విద్యార్థుల విజయానికి కృషి చేసినందుకుగాను ఒక పెద్ద విజయంగా భావిస్తున్నానని తెలిపారు. అందుకు సహకరించిన ఉపాధ్యాయులు, విద్యార్థులకు కృతజ్ఞతలు తెలిపారు. పాఠశాల ఉపాధ్యాయులు శాలువాతో సన్మానించి అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ శ్రీనివాస చారీ, పరమేష్, గురురాజరెడ్డి, పుష్పలత, కుముదిని, వెంకటరమణ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## యాదవ హక్కుల పోరాట సమితి నూతన మండల కమిటి ఎన్నిక

**– కొందుర్గు మండల అధ్యక్షులుగా చక్కని మహేశ్ యాదవ్**



కొందుర్గు, మేజర్‌న్యూస్(అక్టోబర్ 27): అఖిల భారత యాదవ హక్కుల పోరాట సమితి కొందుర్గు మండల నూతన కమిటిని సోమవారం ఏకగ్రీవంగా ఎన్నిక చేసినట్లు షాద్‌నగర్ నియోజకవర్గ అధ్యక్షులు నడికూడ యాదగిరి యాదవ్ తెలిపారు. కొందుర్గు మండలాధ్యక్షులుగా చక్కని మహేశ్ యాదవ్(చిన్న ఎల్కిచర్ల), ఉపాధ్యక్షులుగా మెరుగు రవీందర్ యాదవ్, గొల్ల శీను యాదవ్, ప్రధాన కార్యదర్శిగా రాజా శివకుమార్ యాదవ్, కోశాధికారిగా దర్గా శ్రీనివాస్ యాదవ్, కార్యదర్శిగా నక్క లక్ష్మ య్య యాదవ్, కార్యవర్గ సభ్యులుగా యాదయ్య యాదవ్, కావలి సందీప్ యాదవ్, మెరుగు నర్సింలు యాదవ్, బి నర్సింలు యాదవ్, గొల్ల జంగయ్య యాదవ్, చక్కటి రాఘవేందర్ యాదవ్, శివకుమార్ యాదవ్, సి సురేందర్ యాదవ్‌లను ఏకగ్రీవంగా ఎన్నిక చేసినట్లు ఆయన వివరించారు. కార్యక్రమంలో జిల్లా యువత విభాగం అధ్యక్షులు నడికూడ అశోక్ యాదవ్, ప్రధాన కార్యదర్శి నర్సింలు యాదవ్, పి వెంకటేష్ యాదవ్, జి రాజు యాదవ్, కె రఘు యాదవ్, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## పాదయాత్ర స్వాములకు భిక్ష ఏర్పాటు చేసిన కాంతిరెడ్డి



చేవెళ్ల, మేజర్‌న్యూస్ (అక్టోబర్ 27): అయ్యప్పస్వామి మాలధారణ చేపట్టిన స్వాములు ఉమాశంకర్‌రెడ్డి గురుస్వామి ఆధ్వర్యంలో చేపట్టిన శబరిమల పాదయాత్ర సోమవారం ఆంధ్రప్రదేశ్‌లోని అనంతపూర్ వరకు చేరుకుంది. ఈసందర్భంగా గుండాల గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ సభ్యుడు తిప్పని కాంతిరెడ్డి ఆధ్వర్యంలో అయ్యప్ప మాలధారణ స్వాములకు బిక్ష ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... కార్తీకమాసం సందర్భంగా 41రోజుల పాటు కఠోర దీక్ష చేపట్టి శబరిమల పాదయాత్ర చేపట్టడం గొప్ప విషయమన్నారు. ఇరుముడితో శబరిమల పాదయాత్ర చేపట్టిన స్వాములకు ఎలాంటి ఆటంకాలు కలగకుండా స్వామి సన్నిధి చేరే వరకు అయ్యప్ప స్వామి వారికి ఆశీస్సులు అందించాలని వేడుకున్నారు. ఈకార్యక్రమంలో అయ్యప్ప స్వాములు, భక్తులు రంగారెడ్డి తదితరులు ఉన్నారు.

## హైదర్ షాకోట్ అంబేద్కర్ భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేసిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్



గండిపేట్, మేజర్ న్యూస్ (అక్టోబర్27)బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని హైదర్ షాకోట్ గ్రామంలో అంబేద్కర్ భవన పూర్తి నిర్మాణానికి 50 లక్షల రూపాయల నిధులు మంజూరు చేయించిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్. సోమవారం మాజీ డిప్యూటీ మేయర్ పూలపల్లి రాజేందర్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ శ్రీనాథ్ రెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే మంజూరు చేసిన నిధుల పత్రాన్ని బి జె ఎం సి కమిషనర్ శరత్ చంద్రకు అందజేసిన అంబేద్కర్ కమిటీ సభ్యులు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హైదర్ షాకోట్ గ్రామంలోని అంబేద్కర్ భవన నిర్మాణానికి నిధుల కొరతతో పనులు అసంపూర్తిగా మిగిలిపోయాయని వెల్లడించారు. ఈ విషయాన్ని మాజీ డిప్యూటీ మేయర్ మాజీ కార్పొరేటర్ ల దృష్టికి తీసుకువెళ్లగా వారు ఎమ్మెల్యే కు సమస్యను వివరించారని కమిటీ సభ్యులు తెలిపారు. ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి అదనపు నిధులను మంజూరు చేశారని పేర్కొన్నారు. అంబేద్కర్ భవన నిర్మాణానికి సహకరించిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ,మాజీ డిప్యూటీ మేయర్, మాజీ కార్పొరేటర్లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## పోలీస్ అమరవీరుల వారోత్సవాలలో ప్రజలు భాగస్వామ్యం కావాలి

**కందుకూరు ఎస్‌హెచ్‌వో కె.సీతారం**



కందుకూరు, మేజర్‌న్యూస్ (అక్టోబర్ 27): పోలీస్ అమరవీరుల వారోత్సవాల్లో ప్రజలు భాగస్వామ్యం కావాలని కందుకూరు ఎస్‌హెచ్‌వో కె.సీతారం కోరారు. పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాలను పురస్కరించుకుని సోమవారం కందుకూరు మండల కేంద్రంలో పోలీస్టేషన్ నుండి కొత్తగూడ గేట్ వరకు 40 మంది సభ్యులతో సైకిల్, బైక్ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో పోలీసు సిబ్బంది,స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు క్యాన్సర్‌పై అవగాహన పోటీలు



షాద్‌నగర్, మేజర్‌న్యూస్ (అక్టోబరు 27): షాద్‌నగర్ గిరిజన గురుకుల మహిళా డిగ్రీ, పిజి కళాశాలలో క్యాన్సర్‌పై అవగాహన అంశంపై సదస్సుకు సంబంధించి విద్యార్థినుల కు పోటీలు నిర్వహించారు. సోమవారం కూకట్‌పల్లి ఇస్కాన్ టెంపుల్ సంస్థ, తెలంగాణ ఉన్నత విద్యామండలి సంయుక్తంగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో విద్యార్థినులు ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు. మహిళల్లో క్యాన్సర్ వ్యాదిపట్ల అవగాహన కల్పించడంతో పాటు ఆరోగ్యకరమైన జీవనశైలిని ప్రోత్సహించే లక్ష్యంతో కళాశాల ఎన్‌ఎస్‌ఎస్ విభాగం ఆద్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. కాన్సర్ వ్యాది పట్ల అవగాహన సదస్సు పోటీలలో కళాశాలలో మొత్తం 17 మంది విద్యార్థినులు పాల్గొని క్యాన్సర్ వ్యాది పట్ల సుధీర్ఘ ఉపన్యాసాలు చేశారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ నీతాపోలె మాట్లాడుతూ విద్యార్థినులు కాన్సర్ వ్యాదిపట్ల తమ కుటుంబ సభ్యులతో పాటుగా సమాజంలో తమ చుట్టూ ఉన్న వారికి అవగాహన కల్పించాలన్నారు. మంచి కార్యక్రమాలు చేయడం ద్వారా విద్యార్థినులు భవిష్యత్‌లో సమాజంలో తమకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న వారవుతారన్నారు. విద్యార్థులు తమ ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహిస్తేనే మంచి ఫలితాలు సాధించగలుగుతారన్నారు. కాన్సర్‌పై అవగాహన అంశంపై విద్యార్థుల మధ్య నిర్వహించిన పోటీలకు న్యాయ నిర్ణేతలుగా కళాశాల అధ్యాపకులు డాక్టర్ కళాజ్యోతి, డాక్టర్ శ్రీలత, రాజేశ్వరి, ముంతాజ్, పరమేశ్వరిలు వ్యవహరించారు. ఈ పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన ముగ్గురు విద్యార్థినులు యూనివర్సిటీ స్థాయిలో నిర్వహించే పోటీలలో పాల్గొంటారని ప్రిన్సిపల్ డాక్టర్ నీతాపోలె తెలిపారు.

# జిల్లాలో మద్యం దుకాణాల
# కేటాయింపు ప్రక్రియ పూర్తి...







**● లక్కీడ్రా ద్వారా విజేతల ప్రకటన ● మద్యం దుకాణాలకు లక్కీడ్రా చేసిన కలెక్టర్ ప్రతీక్ జైన్**



**వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (అక్టోబర్ 27):** జిల్లాలో మద్యం దుకాణాల కేటాయింపు ప్రక్రియ పూర్తి అయ్యింది. సోమవారం జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ భవనంలో జిల్లాలోని 59 మద్యం షాపులకు లాటరీ ద్వారా జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ ఆధ్వర్యంలో మద్యం షాపుల కేటాయింపు ప్రక్రియ సజావుగా జరిగింది. జిల్లాలోని 59 మద్యం షాపులకు గాను 1808 మంది టెండర్లు వేయడం జరిగింది. ఇందులో వికారాబాద్ సర్కిల్ లో 12, తాండూర్ 18, పరిగి 15, కొడంగల్ 8, మోమినిపేట్ 6 మద్యం షాపులకు టెండర్లు తీసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ నారాయణరెడ్డి, అసిస్టెంట్ ట్రైనీ కలెక్టర్ హర్ష్ చౌదరి, ఎక్సైజ్ సూపరింటెండెంట్ కే.విజయభాస్కర్, అబ్కారీ, పోలీస్ శాఖకు చెందిన అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇంటి నిర్మాణం కోసం
# ఇసుక తెచ్చేది ఎలా?

**● గుడి పేరుతో 500 రూపాయలు వసూలు ● ఇందిరమ్మ ఇంటికి ఇసుక గండం ● అధికారులు చొరవ తీసుకొని ఇందిరమ్మ ఇండ్ల కోసం ఇసుక రీచులు వేరేచోటకు తరలించాలి**



**బషీరాబాద్, మేజర్ న్యూస్ (అక్టోబర్ 27):** బషీరాబాద్ మండలం కేంద్రంతోపాటు పరిధిలోని వివిధ గ్రామాలకు ఇసుక అనుమతి ప్రభుత్వం నిబంధనల ప్రకారం ఇందిరమ్మ ఇంటి నిర్మాణం కోసం ఉచిత ఇసుక ఇవ్వడం జరుగుతుంది కానీ మండల పరిధిలోని (నవల్గి) గ్రామంలో సమీపంలో కాగ్నా నదిలో ఇసుక రీచ్‌లో అనుమతిలు మంజూరు చేశారు అధికారులు. నవల్గి కాగ్న నదిలో నుండి ఇసుక తవ్వేదే లేదంటూ గ్రామ యువకులు అడ్డుకున్నారు. అనుమతులు ఇచ్చిన తాసిల్దార్ షాహిద్ బేగం బషీరాబాద్ ఎస్సై నుమాన్ అలీతో కలిసి ఇసుక రీచ్ దగ్గరికి చేరుకొని యువకులతో మాట్లాడే ప్రయత్నం చేశారు. ఎంత చెప్పినా యువకులు వినకపోవడంతో. తిరిగి తాసిల్దార్ కార్యాలయానికి చేరుకొని అనుమతుల కోసం. అధికారులతో సమీక్షించారు. అనుమతులు నవల్గి కాగ్న నది నుండి రద్దుచేసి ఇతర ప్రాంతం నుండి ఇస్తే ప్రజలకు సౌకర్యాలపై జిపిఏ లను అడిగి తెలుసుకున్నారు.

**ఇందిరమ్మ ఇంటి నిర్వాహకుడు..**

పై అధికారులు జోక్యం చేసుకొని ఇసుక అనుమతి వేరు చోట నుండి ఇవ్వాలని అధికారులను ఇందిరమ్మ నిర్వాహకులు కోరుతున్నారు. ఇంటి నిర్మాణం కొరకు ఇసుక తీసుకురావడానికి వెళితే గ్రామస్తులకు గుడి పేరుతో రూపాలు 500 ఇవ్వాలని అడ్డుకున్నారు లేనిపక్షంలో ఇసుకను ఇసుక తీసుకోకుండా అడ్డుకుంటామన్నారు. అక్కడి నుంచి వెళ్లిన ఇందిరమ్మ ఇంటి నిర్వాహకులు అధికారుల దృష్టికి తీసుకుని వెళ్లారు గుడికి 500 ఇవ్వకపోతే ఇసుక తరలించేది లేదంటూ గ్రామస్తులు యువకులు దౌర్జన్యం చేశారని ఆరోపించారు. ఇప్పటికే దాకా వందల కొద్ది ట్రాక్టర్లు ట్రిప్పుకు 500 చొప్పున ఇచ్చిన కూడా ఇప్పుడు ప్రభుత్వం పేద ప్రజల కోసం ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసి ఉచిత ఇసుక స్కీం తెచ్చినప్పుడు గుడికి ఎందుకు 500 ఇవ్వాలి అని విమర్శిస్తున్నారు. తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి, అధికార పార్టీ నాయకులు అధికారులు జోక్యం చేసుకొని ఇసుక సమస్య పరిష్కారం చూపాలని ఇందిరమ్మ ఇంటి నిర్వాహకులు ప్రభుత్వాధికారులకు కోరుతున్నారు.

**తాసిల్దార్ షాహిదా బేగం వివరణ.....**

**ప్రభుత్వ పనులకు ఇసుక అనుమతులు**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఇందిరమ్మ ఇళ్లకు నిర్మాణం కోసం ఉచిత ఇసుక అనుమతులు మంజూరు చేయడం జరుగుతుంది ఇది తెలంగాణ వ్యాప్తంగా ఉన్న స్కీం వర్షాకాలం మొదలుకొని ఇప్పటివరకు దాదాపుగా 200 లకు పైగా ట్రాక్టర్లకు అనుమతులు మంజూరు చేసాం వర్షాకాలం నేపథ్యంలో కాగ్న నదిలో వర్షం వరద నీరు చేయడంతో ఇసుక తీసుకురావడం ప్రజలకు ఇబ్బందిగా మారింది. వర్షం ఆగిపోయిన సందర్భంలో ఇందిరమ్మ ఇంటి నిర్మాణం కోసం ఉచిత ఇసుక సరఫరా కోసం వచ్చిన అనుమతులను యువకులు కొంతమంది గుడి పేరుతో అడ్డుకోవడం మంచిది కాదు ఇందిరమ్మ ఇంటి నిర్మాణం కోసం ఇసుక తీసుకుపోయేది వేరే ప్రాంతానికి కాదు.! లోకల్ మన మండలం పరిధిలోని ఉన్నటువంటి వివిధ గ్రామాలకు ఇసుక సరఫరా చేయడం. కోసం మైనింగ్ అధికారులు అప్పటి అధికారులు ఇసుక రీచ్ ను గుర్తించడం జరిగింది కాబట్టి ఎవరైనా సరే ఇసుక ను అడ్డుకుంటే చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

**బషీరాబాద్ ఎస్సై నుమాన్ అలీ వివరణ.....**

ప్రభుత్వ ప్రవేశపెట్టిన ఇందిరమ్మ ఇంటి నిర్మాణం కొరకు అధికారులు ఇందిరమ్మ ఇంటి నిర్మాణం కోసం ఇసుక అనుమతులు ఇచ్చిన వాటికి ఎవరైనా అడ్డుకుంటే చట్టపరంగా చర్యలు తీసుకుంటాం.

**హౌసింగ్ ఏఈ బషీరాబాద్, మహమ్మద్ షాయక్ హుస్సేన్ అన్సారీ.....**

బషీరాబాద్ మండలానికి దాదాపుగా ఇందిరమ్మ ఇండ్లు మంజూరు మొత్తం మంజూరైన ఇండ్లు 915 మార్కౌట్..494..256 బేస్మెంట్.. బేస్మెంట్ లేవల్ 17 రూఫ్ లెవెల్. ఒక్క ఇంటికి మాత్రమే స్లాబ్ కు చేరుకుంది అని తెలిపారు.



## ప్రజావాణి ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి

● జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్

● ప్రజావాణికి 106 ఫిర్యాదులు



**వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (అక్టోబర్ 27):** ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ అధికారులకు సూచించారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 106 ఫిర్యాదులు వచ్చాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను ప్రజావాణిలో విన్నవించుకున్నారు.అట్టి ఫిర్యాదులను పెండింగ్ లో ఉంచకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను సత్వరమే పరిష్కరించాలని ఆయన అధికారులకు సూచించారు. భూ సమస్యలు, ఇతర సమస్యలపై సంబంధించి పిర్యాదులు వచ్చాయన్ని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ సుధీర్, డిఆర్ఓ మంగీలాల్ ,వివిధ శాఖల జిల్లా అధికారులు, వికారాబాద్ ఆర్డీవో వాసు చంద్ర,పాల్గొన్నారు.

## జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలలో
## కాంగ్రెస్ పార్టీ విజయం తథ్యం

**మార్కెట్ కమిటీ చైర్మన్ బి.ఎస్ ఆంజనేయులు ముదిరాజ్**




సమావేశంలో మాట్లాడుతున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు

**కుల్కచర్ల, మేజర్ న్యూస్ (అక్టోబర్ 27)**

జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ విజయం తథ్యం అని మార్కెట్ కమిటీ చైర్మన్, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు బి.ఎస్ ఆంజనేయులు ముదిరాజ్ పేర్కొన్నారు. సోమవారం మండల కేంద్రంలోని మార్కెట్ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... జూబ్లీహిల్స్ ఓటర్లు కాంగ్రెస్ అభ్యర్థి విజయం సాధించాలని కోరుతున్నారని అన్నారు. కేంద్రంలో బిజెపి అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలు కాంగ్రెస్ పార్టీకి విజయానికి ఆయుధంగా మారుతాయి అని అన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం మాటలకే తప్ప చేతల్లో పూర్తిగా విఫలమైందన్నా. ఆ రెండు పార్టీలను నమ్మే స్థితిలో జూబ్లీహిల్స్ ఓటర్లు సిద్ధంగా లేరని అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలే జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలలో విజయానికి దోహదపడతాయన్నారు. యావత్ తెలంగాణ ప్రజానికం బిఆర్ఎస్, బిజెపినీ నమ్మే ప్రసక్తే లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ అంజిలయ్య గౌడ్, మండల బీసీ సెల్ అధ్యక్షులు మహేష్ కుమార్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు జంగయ్య ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## పోగొట్టుకున్న సెల్ ఫోన్‌లను అప్పగింత – పెద్దేముల్ ఎస్ఐ వేణుకుమార్



**పెద్దేముల్,మేజర్ న్యూస్ (అక్టోబర్ 27):** పెద్దేముల్ మండల కేంద్రానికి చెందిన ఏడు మిస్ అయిన సెల్ ఫోన్‌లను సోమవారం పెద్దేముల్ ఎస్ఐ వేణుకుమార్ వారికి అప్పగించారు. గత కొంత కాలం క్రితం మిస్ అయిన సెల్ ఫోన్‌ల లబ్ధిదారులు పెద్దేముల్ పోలీస్ స్టేషన్‌లో పిర్యాదులు చేశారు. వాటి యెక్క లొకేషన్ తెలుసుకోని ఏడు ఫోన్‌లను రికవరి చేసి పిర్యాదు దారులకు అందచేయడం జరిగిందని ఎస్ఐ తెలియచేశారు.

# కాంగ్రెస్ నాయకుడు విఘ్నేష్ రెడ్డి తండ్రి మృతి...పలువురు సంతాపం

**"మృతదేహానికి నివాళులు అర్పించిన టీపీసీసీ ప్రధాన కార్యదర్శి పారిజాత నర్సింహారెడ్డి"**

బాలాపూర్, మేజర్ న్యూస్ (అక్టోబర్ 27) మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో నివసించే కాంగ్రెస్ పార్టీ నాయకుడు గుర్రం విగ్నేష్ రెడ్డి తండ్రి గుర్రం మల్లారెడ్డి కన్నుమూశారు. ఆయన మృతదేహానికి పలువురు నేతలు నివాళులు అర్పించి, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, బడంగ్‌పేట్ మాజీ మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి మల్లారెడ్డి పార్థివ దేహానికి పుష్పాంజలులు ఘటించి, కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయనతో పాటు మార్కెట్ కమిటీ డైరెక్టర్ పన్నాల రాజేందర్ రెడ్డి, గడ్డం లింగా రెడ్డి తదితర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



# కెసిఆర్ మైనార్టీల సంక్షేమానికి అనేక పథకాలను సృష్టించాడు

**- బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ రామారావు - జూబ్లీహిల్స్ ఎన్నికల్లో మైనార్టీలు కాంగ్రెస్ పార్టీకి తగిన బుద్ధి చెబుతారు**




శంషాబాద్, మేజర్ న్యూస్ (అక్టోబర్ 27) : కేసీఆర్ మైనార్టీల సంక్షేమానికి అనేక పథకాలన సృష్టించారని బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తెలిపారు. శంషాబాద్ లో బి ఆర్ఎస్ మైనార్టీ విభానికి సంబంధించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ... .కాంగ్రెస్ ప్రభుత్వం మైనారిటీలను నమ్మించి మోసం చేసింది ఎన్నికల ముందు మైనారిటీలకు ఈ కాంగ్రెస్ పార్టీ అనేక హామీలు ఇచ్చి గద్దెనెక్కిందని తీరా అధికారంలోకి వచ్చాక ఇచ్చిన హామీలను అమలు చేయచేయలేదని గతంలో కెసిఆర్ మైనార్టీలకు అందించిన పథకాలను కూడా ఇవ్వకుండా మైనారిటీలను మోసం చేశారని మళ్లీ రాబోయేది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని మైనారిటీలకు అన్ని రకాల పథకాలను అమలు చేసుకుందామని భరోసా నిచ్చారు. మైనార్టీల కోసం కేటీఆర్ ప్రభుత్వం అనేకమైన సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టడం జరిగిందని జూబ్లీహిల్స్ ఎన్నికల్లో కాంగ్రెస్ కు తగు గుణపాఠం చెప్పాలని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. ఈ సమావేశంలో మాజీ హోంమంత్రి మహామూద్ ఆలీ, రాజేంద్రనగర్ నియోజకవర్గం బీఆర్ఎస్ ఇంచార్జ్ పట్లోళ్ల కార్తీక్ రెడ్డి, ముస్లిం సోదరులు తదితరులు భారీగా పాల్గొన్నారు.

# జస్టిస్ గవాయిపై దాడిచేసిన వారిపై సుమోటో కేసు నమోదు చేయాలి

**▶▶ జాతీయ మానవ హక్కుల కమిషన్ గవాయిపై దాడిపై ఎందుకు స్పందించలేదు ▶▶ ధర్మం పేరుతో దాడి భారతదేశంలో దళితులపై దాడులు జరుగుతూనే ఉన్నాయి ▶▶ భారతదేశంలో స్థాయిలో ఉన్న దళితులపై దాడులు జరుగుతూనే ఉన్నాయి**

**▶▶ నవంబర్ 1న ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో హైదరాబాద్ లో భారీ ర్యాలీ ▶▶ ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు మందకృష్ణ మాదిగ డిమాండ్**

శంషాబాద్, మేజర్ న్యూస్ (అక్టోబర్ 27) : సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ భారత దేశంలో దళిత సామాజిక వర్గానికి చెందిన జస్టిస్ గవాయి మీద దాడి జరిగి 20 రోజులు గడుస్తున్న కేసు నమోదు కాకపోవడం ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంపై ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు మందకృష్ణ మాదిగ శంషాబాద్ లో నిర్వహించిన పత్రిక సమావేశంలో ఖండించారు. జస్టిస్ గవాయి గారిపై దాడి చేసింది ఒక వ్యక్తి అయినా ఆ వ్యక్తి వెనకాల ఉన్న శక్తి ఏంటో బయటకు రావాలని డిమాండ్ చేశారు. స్వతంత్ర భారతదేశంలో దళితులు అంబేట్కర్-బాబు జగ్జీవన్ రాం చోరవతో స్థాయికి ఎదిగినా వారికి రక్షణ లేకుండా పోయిందని అన్నారు. అంబేద్కర్ నుంచి నేటి వరకు దళితులపై అవమానాలు దాడులు జరుగుతూనే ఉన్నాయని ఈ సందర్భంగా అన్నారు. గవాయి పై దాడి జరిగి 20 రోజులు గడుస్తున్నా ఎందుకు కేసులు నమోదు కాలేదు ఎందుకు సమగ్రమైన విచారణకు జరగట్లేదు అని ప్రశ్నించారు జాతీయ హ్యూమన్ రైట్స్ కమిషన్ ఏం చేస్తుంది తెలంగాణలో రియాజ్ ఎన్కౌంటర్ పై స్పందించిన మానవ హక్కుల కమిషన్ జాతీయ మానవ హక్కుల కమిషన్ జస్టిస్ గవాపే జరిగిన దాడిపై ఎందుకు ఇంతవరకు స్పందించలేదని మందకృష్ణ మాదిగ ప్రశ్నించారు. దాడి చేసిన వ్యక్తులకు భారతదేశంలో రాజ్యాంగ వర్తించదా ఆ ధర్మం ముసుగులో దాడులకు అత్యాచారకు పాల్పడిన వారికి ఈ దేశంలో ఎలాంటి శిక్షలు పడవా... విశ్వాసాల ముసుగులో హత్యలు జరుగుతే ఈ దేశంలో చట్టాలు వర్తించవా అని ప్రశ్నించారు. దాడి జరిగిన తర్వాత చట్టపరమైన చర్యలు తీసుకోవాల్సిన అన్ని వ్యవస్థలు ఎందుకు మౌనంగా ఉన్నాయని ప్రశ్నించారు. దేశంలో 52వ చీఫ్ జస్టిస్గా ప్రమాణ స్వీకారం చేసిన తర్వాత జస్టిస్ గవాయి గారు తన సొంత రాష్ట్రమైన మహారాష్ట్ర గడ్డపై అడుగుపెడితే ఆయనకు కనీస ప్రోటోకాల్ కూడా కల్పించలేదని మందకృష్ణ




మాదిగ ప్రశ్నించారు. అంటే ఈ దేశంలో దళితులు ఏ స్థాయిలో ఉన్న వారికి గౌరవం ఇవ్వరా అని అన్నారు. జస్టిస్ గబాయి కంటే ముందు 50 మంది చీఫ్ జస్టిస్ లు,, జస్టిస్లు చేయలేని పని జస్టిస్ గవాయి నాన్ జ్యూడీషియల్ ఉద్యోగాలు ఎస్సీ ఎస్టీ బీసీ సామాజిక వర్గాలకు దక్కే విధంగా చర్యలు తీసుకున్నందున జస్టిస్ గవాయి గారి పైన దాడి జరిగిందని మేం భావిస్తున్నామని మందకృష్ణ మాదిగ అన్నారు. జస్టిస్ గవాయిపై దాడి చేసిన వారిపై వెంటనే సుమోటో కేసు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. న్యాయం జరిగే వరకూ ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ఉద్యమాలు నిర్మిస్తామని ఈ సందర్భంగా ఆయన అన్నారు. నవంబర్ ఒకటో తారీఖున ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో బషీర్బాగ్ నుండి నెక్లెస్ రోడ్ వరకు భారీ ఎత్తున ర్యాలీ నిర్వహించనున్నామని ఆయన ఈ సందర్భంగా చెప్పారు. ఈ ర్యాలీలో తెలంగాణలోని అన్ని జిల్లాల్లో నుండి అంబేద్కర్ వాదులు పి సి ఎస్ సి ఎస్ టి వర్గాలు రాజ్యాంగ పరిరక్షణ కోసం పాటుపడుతున్న మేధావులు అందరూ పాల్గొని విజయవంతం చేయాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.

# ఏ లోటు లేని గ్రామ అభివృద్ధి నా లక్ష్యం, అన్ని రంగాల్లో గ్రామాన్ని ముందుకు తీసుకెళ్తా...

**- ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పెంపొందిస్తా... - వృత్తి విద్య కోర్సుల నైపుణ్య శిక్షణ అందించి, ఉద్యోగాలు రావడానికి కృషి చేస్తా**

**- రుణాలపై రైతులకు అవగాహన, పంట అభివృద్ధి పై ప్రత్యేక శ్రద్ధ... - పాఠశాల విద్యార్థుల కోసం నిత్యం ఉన్నత విద్యావంతులచే ఉచిత ట్యూషన్ వసతి**

**- నందివనపర్తి సర్పంచ్ అభ్యర్థి గా తనకు ఆశీస్సులు అందిచండి, ఒక్క ఛాన్స్ ఇవ్వండి అంటున్న గోరటి వెంకటేష్**



యాచారం, మేజర్ న్యూస్ (అక్టోబర్ 27): తన సొంత గ్రామాన్ని చైతన్యవంతంగా ముందుకు తీసుకుపోవడానికి తనకు ఒక్క ఛాన్స్ ఇవ్వాలని, విద్యతో ఎన్నో విజయాలు అందు కోవచ్చు అన్న ఆలోచనతో ముందుకు నడు స్తున్నట్లు, గ్రామ అభివృద్ధి కోరుకునే ప్రతి ఒక్కరు తన వెంట నడవాలి అంటూ వేడుకుం టున్నాడు, అందరి ఆశీర్వాదం కోరు కుంటున్నాడు గోరటి వెంకటేశం. స్థానిక సంస్థల ఎన్నికల్లో భాగంగా యాచారం మండలం, నందివనపర్తి గ్రామంలో సర్పంచ్ అభ్యర్థి ఎస్సీ రిజర్వేషన్ రావడంతో గోరటి వెంకటేశం రాజ్యాంగం తమకు ఇచ్చిన హక్కును వినియోగించుకొని, తన గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడానికి ముందుకు వస్తున్నట్లు పేర్కొన్నారు. సోమవారం మేజర్ న్యూస్ తో గోరటి వెంకటేశం మాట్లాడుతూ... గ్రామ యువత ఉద్యోగ అవకాశాలు పెం పొందించడంలో అహర్నిశలు పాటు పడతానని, వారి యొక్క విద్య విషయాలు, వారికి కావాల్సిన సదుపాయాలు తెలుసుకొని సమకూర్చి, ఉద్యోగం పొందే వరకు శిక్షణ ఇప్పించి, ఉద్యోగ మార్గం సుగమం చేయడానికి తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. గ్రామంలో ఉన్న ప్రతి పాఠశాలను నిత్యం పర్యవేక్షించి, విద్యార్థులతోపాటు విద్యను అభ్యసించి, వారి యొక్క నైపుణ్యాన్ని తెలుసుకోవడంలో కీలకపాత్ర పోషిస్తానని, వారి భవిష్యత్తు తరాల కోసం కృషి చేస్తానని తెలిపారు. విద్యార్థుల నైపుణ్యం ఏ రంగంలో ఉంటే ఆ రంగంలో సాయంత్రం వేళ ప్రత్యేకమైన శిక్షణ ఇప్పిస్తానని, ట్యూషన్ విధానంతో విద్యార్థులతోపాటు గ్రామాల్లో ఉన్నతమైన విద్య సాధించి, ఉన్నత అవకాశాల కోసం వేచి చూస్తున్న విద్యార్థులచే శిక్షణ ఇప్పించి, ఇరువురికి లబ్ధి చేకూరేలా ప్రణాళిక ఏర్పాటు చేస్తానన్నారు. బ్యాంకు లోన్లు, రెవెన్యూ సమస్యలు, పంటల దిగుబడి విషయాలపై ప్రత్యేకమైన అవగాహన కల్పించి, వారి సమస్యలపై నిరంతరం పోరాడుతానని, ఎప్పటికప్పుడు వారిని చైతన్యం చేయడంలో ముందుండి రైతుల అభ్యున్నతి కోసం అహర్నిశలు పాటుపడతాను అన్నారు. ఈ వాగ్దానాలు శిరసా వాయిస్తూ ఉద్యోగ బాధ్యతగా మెసులుకుంటానని, నంది వనపర్తి గ్రామ ప్రజలు ఒక్క అవకాశం నాకు ఇచ్చి నన్ను ఆశీర్వదించండి అంటూ వెంకటేశం వేడుకున్నారు.

# అన్నదాత సేద్యానికి అండగా ఉంటాం

పత్తి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఆమన్‌గల్లు వ్యవసాయ మార్కెట్ ఛైర్మెన్ యాట గీతా







తలకొండపల్లి, మేజర్‌న్యూస్ (అక్టోబర్ 27) : అన్నదాతకు ప్రభుత్వం నిరంతరం అండగా ఉంటుందని, వారు పండించే పంటలకు మద్దతు ధర అందిస్తు చివరిదాకా అన్ని విధాలుగా రైతులకు అండగా ఉండేది కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రమే అని ఆమన్‌గల్లు వ్యవసాయ మార్కెట్ ఛైర్మెన్ యాట గీతా అన్నారు. మండల కేంద్రంలోని శ్రీనివాస మురుగన్ జిన్నింగ్ మిల్లులో సిసిఐ నుండి పత్తి కొనుగోలు కేంద్రాన్ని ఏఎంసి డైరెక్టర్లు, సింగల్ విండో ఛైర్మెన్ గట్ల కేశవరెడ్డి, మార్కెట్ అధికారులతో కలిసి ఏఎంసి ఛైర్మెన్ యాట గీతా ప్రారంభించారు. ఈ సందర్బంగా ఆమే మాట్లాడుతూ రైతులకు ప్రయోజనం కూర్చడం కోసం రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలుగా పని చేస్తుందని, రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని, పత్తి కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకొని మద్దతు ధర పొందాలని ఆమే సూచించారు. ఈ కార్యక్రమంలో సీసీఐ అధికారులు, సింగిల్ విడో డైరక్టర్లు, వ్యయసాయ శాఖ అధికారులు, ఏఎంసి డైరెక్టర్లు, రైతులు తదితరులు పాల్గోన్నారు.

# ఇందిరమ్మ ఇండ్లు లబ్ధిదారులకు శాంక్షన్.. పత్రాలు పంపిణీ

**"మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ 26, 27వ డివిజన్ ప్రజల్లో ఆనందం"**



బాలాపూర్, మేజర్ న్యూస్ (అక్టోబర్ 27): మహేశ్వరం నియోజకవర్గంలోని మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో 26, 27వ వార్డుల్లో ఇందిరమ్మ ఇండ్లు లబ్ధిదారులకు సాంక్షన్ పత్రాలను స్థానిక కాంగ్రెస్ నాయకులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు ఆనందం వ్యక్తం చేస్తూ, కాంగ్రెస్ సర్కార్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కంటెస్టెంట్ కార్పొరేటర్ ఆలే శ్రీనివాస్, ఇందిరమ్మ కమిటీ కోఆర్డినేటర్, మీర్‌పేట్ మహిళా అధ్యక్షురాలు కాట్న పద్మశ్రీ, సోషల్ మీడియా కన్వీనర్ బావోజు సిద్దేశ్వర చారి, ఇందిరమ్మ కమిటీ కోఆర్డినేటర్, వార్డ్ ఆఫీసర్లు పాల్గొన్నారు. స్థానిక నాయకులు మాట్లాడుతూ.. ఇళ్లు లేని పేద కుటుంబాలకు ఇల్లు కల్పించడం ప్రభుత్వం తీసుకున్న చారిత్రాత్మక నిర్ణయం అని అన్నారు. ఇందిరమ్మ పథకం ద్వారా పేద ప్రజల కల నెరవేరుతోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు మహేందర్, శివానంద్, బ్రహ్మం, శశిధర్, జ్యోతి, వెంకట్ నాయక్, సుప్రీం, ప్రశాంత్ తదితరులు ఉన్నారు.

## గుంతల మయం.. ఈ రోడ్డును బాగు చేయండి మహాప్రభో

# రోడ్డు దుస్థితిపై ప్రజావాణిలో ఫిర్యాదు

**యాలాల మేజర్ న్యూస్:(అక్టోబర్ 27)** లక్ష్మీనారాయణకు చౌరస్తా నుండి యాలాల కేంద్రం వరకు రోడ్డు గుంతల మయంగా మారడంతో ప్రయాణికులు నరకయాతను అనుభవిస్తున్నారు.రోడ్డు దుస్థితి మరి దారుణంగా మారిపోయింది. లక్ష్మినారాయణపూర్ చౌరస్తా నుంచి యాలాల వరకు రోడ్డు అడుగడుగునా గుంతలు పడి మరి దారుణంగా మారిపోయింది.ఈ రోడ్డు మార్గంలో ప్రయాణించాలంటే ప్రయాణీకులు తమ ప్రాణాలను అరచేతిలో పెట్టుకొని ప్రయాణించాల్సి వస్తుంది.కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చినప్పటి నుంచి ఏ ఒక్క రోడ్డు పనులనుగాని,అభివృద్ధి పనులను చేసిన దాఖలాలు లేవని ప్రజలు ప్రభుత్వ పనితీరు మీద తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తుతున్నారు. ప్రధానంగా రోడ్డుల పరిస్థితి మరి దారుణంగా మారిపోయింది. మండలంలోని చెన్నారం, అక్కంపల్లి, పగిడిపల్లి రోడ్డుల పరిస్థితి మరి దారుణంగా మారి ఈ రోడ్డు మార్గం గుండా రాత్రి సమయాల్లో ప్రయాణించాలంటే గుంతల్లో పడి ఆసుపత్రి పాలు కావాల్సిన దుస్థితి నెలకొంటుందని యాలాల వాసులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు ఇప్పటికైనా సంబంధిత స్పందించి గుంతల మయంగా మారిన యాలాల రోడ్డును బాగు చేయాలని కోరుతున్నారు,యాలాల మండల పరిషత్ కార్యాలయంలో కెవిపిఎస్,వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో కొత్త బీటి రోడ్డు వేయాలని ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు,ఈ సందర్భంగా వ్యవసా య కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు బుగ్గప్ప,కేవీపీస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఉప్పలి మల్కయ్య మాట్లాడుతూ.... లక్ష్మీనారాయణపూర్ చౌరస్తా నుండి యాలాల మండల కేంద్రానికి,దేవనూర్,గోరేపల్లి కొత్తూరు వివిధ గ్రామాలకు వెళ్లే ప్రయాణికులు, నిత్యం ఆటోలు నడిపిస్తున్న ఆటో కార్మికులు ఈ రోడ్డుపై వెళ్లాలంటే ప్రయాణికులు విద్యార్థులు,ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నా రు. లక్ష్మినారాయణపూర్ నుండి మండల కేంద్రానికి రావాలంటే ప్రజలు నరకయాతన పడుతూ,తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు.ఈ రోడ్డు ప్రభుత్వం మంజూరు చేసినా కూడా అధికారులు ఇట్టి రోడ్డు వేయకపోవడం ఆర్&బి అధికారుల నిర్లక్ష్యమని,అదేవిధంగా స్థానిక ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి స్పందించి




ప్రత్యేకమైన చొరవ తీసుకొని అధికారులకు ఆదేశాలు ఇచ్చి తక్షణమే కొత్త బీటి రోడ్డు వేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం.సమస్యపై ఎమ్మెల్యే స్పందించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో సంప్రదించి తక్షణమే బీటి రోడ్డు వేయాలని అన్నారు.రోడ్డు వేయనీ ఎడల ప్రజలందరిని ఐక్యం చేసి పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలు చేస్తామని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఆటో డ్రైవర్ లు గడ్డమీది బాలరాజ్,రమేష్ గౌడ్,పల్లె శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



## ఉద్యాన పంటల సాగు విస్తరణ లక్ష్యాలను సాధించి

# రైతుల ఆదాయం పెరిగేలా చర్యలు తీసుకోవాలి...

### జిల్లా అదనపు కలెక్టర్ సుధీర్




**వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (అక్టోబర్ 27):** జిల్లాలో ఉద్యాన పంటల సాగు విస్తరణ లక్ష్యాలను సాధించి, రైతుల ఆదాయం పెరిగేలా చర్యలు తీసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ సుధీర్ అధికారులను ఆదేశించారు. సోమవారం ఐ.డి.ఓ.సి కాన్ఫరెన్స్ హాల్ నందు ఉద్యాన వన శాఖ ఆధ్వర్యంలో అయిల్ ఫామ్ సాగు అవగాహనా సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...., రైతుల ఆదాయం పెరిగేలా ప్రతి పథకాన్ని సమర్థవంతంగా అమలు చేయాలని అధికారులను ఆదేశించారు. ఆయిల్ పామ్ తోటల పెంపక విస్తీర్ణం పెంచడానికి అధికారులు సమన్వయంతో పనిచేయాలని అన్నారు.జిల్లాలో 2500 ఎకరాలలో పంట సాగు లక్ష్యంగా ఉందని,సాగు కోసం రైతులను గుర్తించి అవగాహన కల్పించాలని, సబ్సిడీలు, అంతర పంటల ఆదాయం, డ్రిప్ రాయితీలు తదితర వివరాలను రైతులకు తెలియజేయాలని అధికారులకు సూచించారు.విజయవంతమైన రైతులను రోల్ మోడల్‌గా చూపించి, బ్యాంకులు, ఉపాధి హామీ పథకం ద్వారా సహకారం అందించాలని తెలిపారు. జిల్లాలో అయిల్ ఫామ్ పంటల సాగు ద్వారా రైతులకు లబ్ధి చేకూరేలా అమలు చేయాలన్నారు. పండ్ల తోటలు, కూరగాయలు, ఆధునిక సాగు పద్ధతులు, కోల్డ్ స్టోరేజ్, ప్రాసెసింగ్ యూనిట్లు తదితర వంటి సదుపాయాలనుసమర్థవంతంగా అందించాలన్నారు. తెలంగాణ మైక్రో ఇరిగేషన్ ప్రాజెక్ట్ ద్వారా తక్కువ నీటితో అధిక దిగుబడులకై రైతులకు డ్రిప్, స్ప్రింక్లర్ పద్ధతులపై ప్రభుత్వం రాయితీలు అందిస్తోందని తెలిపారు. వర్గాల వారీగా రాయితీలు అందుబాటులో ఉండటంతో, రైతులు సాగు ఖర్చు తగ్గించుకుని ఆదాయం పెంచుకునే అవకాశం ఉందన్నారు. ప్రతి నెలకు ఒకరోజు రైతు వేదికలో మండల స్థాయి అధికారులు సంబంధిత శాఖలతో రైతుల సమావేశాలు నిర్వహించి, పథకాలపై పూర్తి అవగాహన కల్పించడంతో పాటు,రైతులకు లబ్ధి చేకూరేలా గ్రామ స్థాయిలో కార్యాచరణను సమర్థవంతంగా అమలు చేయాలని ఆదేశించారు.ఉద్యాన వన శాఖ అధికారి అయిల్ ఫామ్ పంటల సాగుపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు.

ఈ సమావేశంలో జిల్లా ఉద్యానవన శాఖ అధికారి సత్తార్, వ్యవసాయ అధికారి రాజా రత్నం,కోఆపరేటివ్ అధికారి నాగార్జున, చైర్మన్లు, ఉద్యానవన,వ్యవసాయ శాఖ, మండల స్థాయి అధికారులు, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల కార్యదర్సులు, తదితరులు పాల్గొన్నారు.



## తాండూరులో జరిగిన బాలింత

# మృతిపై సమగ్ర విచారణ జరుపాలి

- సీఎం రేవంత్ సొంత జిల్లాలో పరిస్థితి అద్వానం
- ఆందోళనకు దిగిన ప్రజా సంఘాలు



**తాండూరు, మేజర్ న్యూస్ (అక్టోబర్ 27):**
 వికారాబాద్ జిల్లా తాండూరు పట్టణంలోని ప్రభుత్వమాత శిశు ఆసుపత్రిలో మృతి చెందిన బాలింత రజిత విషయం లో సమగ్ర విచారణ జరుపాలి అని సోమవారం నాడు ప్రజా సంఘాలు ఆందోళన కు దిగారు.డాక్టర్స్ నిర్లక్ష్యం, అలసత్వం మూలంగా బాలింత మృతి చెందింది అని వారు మండి పడ్డారు. తరచుగా ఇలాంటి సంఘటనలు ఈ ఆసుపత్రిలో జరుగుతున్న ఎవరు నోరు మెదపడం లేదు అని వారు విమర్శలు చేశారు. సీఎం రేవంత్ రెడ్డి సొంత జిల్లాలో నేరాలు ఘోరాలు పెరిగి పోయాయి అని అన్నారు.వెంటనే సర్కార్ బాధిత కుటుంబాన్ని అదు కొని డాక్టర్స్ చర్య లు తీసుకోవాలి అని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో కేఎన్‌పిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఏ. చంద్రప్ప, ఎమ్ ఆర్ పి ఎస్. నాయకులు ఆనంద్, సీఐటీయూ ఉపాధ్యక్షులు కే. శ్రీనివాస్, పిడిఎస్ యు జిల్లా అధ్యక్షులు పి. శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## ఘట్‌కేసర్ నూతన తహసిల్దార్ చంద్రశేఖర్‌ను కలిసిన వినోద్ కుమార్



**ఘట్‌కేసర్, మేజర్ న్యూస్ (అక్టోబర్, 27):** ఘట్‌కేసర్ మండల నూతన తహసిల్దార్‌గా బాధ్యతలు స్వీకరించిన చంద్రశేఖర్‌ను మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు కేశపావుల వినోద్ కుమార్ సోమవారం మర్యాద పూర్వకంగా కలిశారు.నూతన తహసిల్దారును ఆయన చాంబర్‌లో కలిసిన వినోద్ కుమార్ శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రభుత్వ భూముల ఆక్రమణలపై చర్యలు తీసుకోవాలని, రైతుల భూ సమస్యలను పరిష్కరించాలని తాసిల్దారును కోరినట్లు వినోద్ తెలిపారు.

## చిట్టీల పేరుతో "చీటింగ్ "చేసిన వ్యక్తిపై

# పిర్యాదులు వస్తే కేసులు నమోదు చేస్తాం

- బాధితులు నిర్భయంగా పిర్యాదులు చేయవచ్చు
- తాండూరు డిఎస్‌పి బాలకృష్ణ రెడ్డి వెల్లడి




**తాండూరు, మేజర్ న్యూస్ (అక్టోబర్ 27):**
తాండూరులో చిట్టీల పేరుతో చీటింగ్ చేసిన వ్యక్తి పై పిర్యాదులు వస్తే తప్పకుండ కేసులు నమోదు చేస్తాం అని తాండూరు డిఎస్‌పి బాల కృష్ణ రెడ్డి పేర్కొన్నారు. బాధితులు ఎవరు ఉన్న నిర్భయంగా పోలీస్ స్టేషన్‌కు వచ్చి పిర్యాదులు చేస్తే కేసులు నమోదు చేస్తాం అని ఆయన అన్నారు. తాండూరులో కోట్లాది రూపాయలభారీ చీటింగ్ అని సూర్య దినపత్రికలో సోమవారం నాడు వార్త వెలువడిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా డిఎస్‌పి బాల కృష్ణ రెడ్డి మాట్లాడుతూ....భారీ చీటింగ్ జరిగినట్లు తమ దృష్టికి కూడా వచ్చింది అని ఇప్పటి వరకు పిర్యాదులు రాలేవు అని అన్నారు. పిర్యాదులు వస్తే కేసులు నమోదు చేస్తాం అని అన్నారు. బాధితులు ఎవరు ఉన్న నిర్భయంగా ముందుకు వచ్చి పిర్యాదులు చేయవచ్చు అని డిఎస్‌పి బాలకృష్ణ రెడ్డి పేర్కొన్నారు.

# జోరందుకున్న బిఆర్ఎస్ ప్రచారం...



మణికొండ, మేజర్ న్యూస్ (అక్టోబర్ 27)ః తెలంగాణ లోని జూబ్లిహిల్స్ ఉప ఎన్నికలలో భాగంగా బిఆర్ఎస్ పార్టీ ప్రచారం ఊపందుకుంది. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ఓ.వై.సి జూబ్లిహిల్స్ మీ ఎత్తుగడలు, మోసాలు చెల్లవని, ఏ ఎండకు ఆ గోడుగు పడుతున్న ఎం.ఐ.ఎం పార్టీని వీడి ముస్లింలు బిఆర్ఎస్‌కి జై కోడుతున్నారు. ప్రచారంలో భాగంగా షేక్‌పేటలోని బూత్‌నెంబర్ 24, 25, 29, 30లో జోరుగా ప్రచారం నిర్వహి ంచారు. ఈ కార్యక్రమంలో జీషాన్, సన్ని, రమేష్, సంపత్, రూపా, బిందు, అనూష, అంజలి, శ్రీకాంత్, టోని, కామర్, ఆనంద్, రవికుమార్, అశోక్, ఎం.డి ఫయాజ్, డాన్‌శీన్, దస్తగిరి, ఎస్.టి. ప్రేమ్. బి. కిరణ్ కుమార్, జనరల్ సెక్రటరీ గుట్టమీది నరేందర్, షేక్ ఆరిఫ్, యాలల కిరణ్, ఎం. బాబురావు, ఎం. సుమన్, వాసవి, స్వప్న, పుష్ప, అంకమ్మ, రాధిక, సినియర్ నాయకులు ప్రభు, ఆరీఫ్ మహ్మద్, సుమనళిని, మహేందర్, చెరుకూరి బాలాజీ, రేఖ, వెంకటేష్, రాములు, క్రిష్ణ, యాదరిగి, ప్రభాకర్, సినియర్ నాయకులు వెంకటేష్, షకీలారెడ్డి, కుంబగళ్ల ధన్‌రావు, అందె లక్ష్మణ్‌రావు, గోరుకంటి విఠల్, అశోక్‌కుమార్, మల్లేష్, బి. రాజు, యాదవరావు, ఎం. వెంకటయ్య, ఏర్పుల శ్రీకాంత్, నవీన్ ఆలస్యం, ఎస్. మూర్తి, ఎస్. యాదగిరి తదితరులు పాల్గొన్నారు.



# జాతీయ గౌరవాన్ని పెంపొందించేందుకే ఐక్యతా పాదయాత్రలు

- 8 నుంచి 10 కిలో మీటర్లు సాగేలా పాదయాత్ర రూపకల్పన
- జిల్లాలో రెండు విడుతల్లో పాదయాత్ర, 15-29 ఏళ్లలోపు యువత అర్హులు
- మీడియా సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ చంద్రారెడ్డి




రంగారెడ్డి, మేజర్ న్యూస్ (అక్టోబర్ 27) : జాతీయ గౌరవాన్ని పెంపొందించడం కోసం జిల్లాలో రెండు విడతల్లో ఐక్యతా పాదయాత్రను నిర్వహించడం జరుగుతుందని జిల్లా అదనపు కలెక్టర్ చంద్రారెడ్డి అన్నారు. సర్ధార్ వల్లభాయ్ పటేల్ 150 జయంతి ఉత్సవ వేడుకల్లో భాగంగా జిల్లాలో ఐత్యతా పాదయాత్రలపై సోమవారం ప్రెస్‌మీట్ నిర్వహించారు. ప్రధాని మోది వికసిత్‌భారత్ ఆలోచనలకు అనుగుణంగా రూపొందించిన ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. యువత భాగస్వామ్యం చేస్తూ భవిష్యత్ తరాలకు స్ఫూర్తిదాయకంగా నిలిచేలా ఐక్యతా పాదయాత్రలు చేపట్టనున్నట్లు చెప్పారు. ఐక్యతా పాద యాత్ర 8-10 కిలో మీటర్లు సాగేలా ప్రణాళిక రూపొం దించించినట్లు చెప్పారు. అక్టోబర్ 31 నుంచి నవంబర్ 25 వరకు జిల్లాలో రెండు విడుతల్లో పాదయాత్ర ఉంటుందన్నారు. ఇందులో కలెక్టర్, అధికారులు, క్రీడాకారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొంటారని ఆయన తెలిపారు. అక్టోబరు 10 నుంచి నవంబర్ 2వ తేది వరకు జాతీయ స్థాయిలో వ్యాసరచన (25 పదాలు మించకుండ) లఘుచిత్ర పోటీలు (20-30 సెకండ్లు మించకుండ), క్విజ్ పోటీలుbharat.gov.in వెబ్‌సైట్‌ద్వారా నిర్వహి స్తున్నట్లు చెప్పారు. 15 ఏళ్లు పైబడి, 29 ఏళ్లలోపు ఉన్నవారు పోటీలో పాల్గొనేందుకు అర్హులని తెలిపారు. నవంబర్ 3 నుంచి 20 మధ్య రాష్ట్ర స్థాయిలో ఎంపికలు చేసి, నవంబర్ 21 నుంచి 25 మధ్య అధికారికంగా ప్రకటిస్తారని తెలిపారు. నవంబర్ 26న జాతీయ స్థాయి విజేతలను ప్రకటిస్తారని చెప్పారు. ఈపోటీల ద్వారా జాతీయ స్థాయిలో ఎంపికైన 150 మందికి కేంద్ర యువజన వ్యవహారాలు,క్రీడా మంత్రితో కలిసి జాతీయ ఐక్యతా పాదయాత్రలో పాల్గొనే అవకాశం కల్పిస్తారని, ఈ పోటీల్లో పాల్గొన్న ప్రతి ఒక్కరికి ప్రశంసా పత్రం, మై భారత్ కిట్ అందిస్తారని ఆయన తెలిపారు. మీడియా సమావేశంలో జిల్లా యువజన అధికారి ఐసయ్య, జిల్లా పౌర సంబంధాల అధికారి పీసీ వెంకటేశం, జిల్లా స్థాయి కమిటీ సభ్యులు మణిభూషణ్, ఎన్ మల్లారెడ్డి, నరేష్ యాదవ్, గూడర్ అవినాష్‌రెడ్డి, ఆర్కేపురం సంతోష్ అధికారులు పాల్గొన్నారు.

# ప్రసవం కోసం పోతే..... ప్రాణం తీశారు....!

**- తాండూరులోని మాత శిశు ఆసుపత్రిలో బాలింత మృతి.....**

**- వైద్యుల నిర్లక్ష్యం అంటూ ఆందోళనకు దిగిన కుటుంబ సభ్యులు**

**- ఈ ఆసుపత్రిలో తరచుగా ఇదే గతి**



తాండూరు ,మేజర్ న్యూస్(అక్టోబర్ 27): తాండూరు పట్టణ సమీపంలోని హైద రాబాద్ రోడ్ మార్గంలో ఉన్న ప్రభుత్వమాత శిశు ఆసుపత్రి లో సోమవారం నాడు తెల్లవారుజామున విషాద సంఘటన చోటు చేసుకుంది. వైద్యులనిర్లక్ష్యంతో ఓ బాలింత మృతి చెందడం, వారి కుటుంబసభ్యులు ఆందోళనకు దిగారు.కోట్ పల్లీ మండలం ఎన్నారం గ్రామానికి చెందిన రజిత (18)కు రెండు రోజుల క్రితం నొప్పులు రావడంతో ఆసుపత్రిలో జైన్ చేశారు.రజిత పండంటి బిడ్డకు జన్మ నిచ్చింది.కొన్ని గంటల తర్వాత నోటి నుండి రక్తం రావడంతతో ఆమె కుటుంబ సభ్యులు డాక్టర్స్ కు తెలిపిన సరైన సమాధానం ఇవ్వకుండా హైదరాబాద్ తీసుకెళ్లాలి అని చెప్పారు.ఇంతలోపే రజిత మృతి చెందింది.దీంతో రజిత కుటుంబ సభ్యులు ఆందోళనకు దిగారు.ఈ ప్రభుత్వమాత శిశు ఆసుపత్రిలో తరచుగా ఇలాంటి సంఘటనలు జరుగుతున్నాయి అని పలువురు ఆరోపిస్తున్నారు. గతంలో కూడా ఎన్నో జరిగాయి అని, డాక్టర్స్ లల్లో ఎలాంటి మార్పు రావడంలేదు అని సర్వత్రా విమర్శలు ఉన్నాయి. ఇప్పటికైనా ప్రభుత్వపెద్దలు, ఉన్నతధికారులు చర్యలు చేపట్టాలి అని పలువురు కోరుతున్నారు.

# వీధి కుక్కల కాటుతో ... కందనెల్లిలో సుమారు 50 మేకలు మృతి

**- ప్రభుత్వం ఆదుకోవాలని వినతి - భాదిత కుటుంబానికి లక్షల్లో నష్టం**



పెద్దేముల్,మేజర్ న్యూస్ (అక్లోబర్ 27)ః కుక్కల దాడిలో సుమారు 50 మేకలు మృత్యు వాత పడిన సంఘటన సోమవారం వికారాబాద్ జిల్లా పెద్దేముల్ మండలంలో చోటుచేసుకుంది. వివరాలు ఇలా ఉన్నాయి. పెద్దేముల్ మండల కందనెల్లి గ్రామానికి చెందిన వోగు సాతప్పకు సుమారు 200లకు పైగా మేకలు ఉన్నాయి. తాతల కాలం నుండి మేకలు మేపుతు కుటుంబాన్ని పోషిస్తున్నాడు. ప్రతి నిత్యం కందనెల్లి గ్రామ శివారులో ఉన్న దోడ్డికి జాలి వేసి మేకలను అక్కడనే రాత్రి, పగలు ఉంచుతున్నాడు. జాలి ( కంచెకు) రంధ్రం పడటంతో సోమవారం గ్రామానికి చెందిన వీధి కుక్కలు మేకల మంద పై దాడి చేసి సుమారు 50 కి పైగా గాయ పరిచాయి. అందుల్లో సుమారు 50 వరకు మృతి చెందినట్లు వోగు సాతప్ప తెలియచేశాడు. వాటి విలువ సుమారు లక్షల్లో ఉంటుందన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి వోగు సాతప్పకు నష్టపరిహారం వచ్చేల ప్రభుత్వం కృషి చేయాలని కందనెల్లి గ్రామ మాజీ సర్పంచ్ మోహన్‌రెడ్డి కోరాడు. గత నాలుగు రోజుల క్రితం పెద్దేముల్ మండల నాగులపల్లి గ్రామంలో వీధి కుక్కల దాడికి పది మేకలు మృతి చెందాయి. అది మరువక ముందే సోమవారం కందనెల్లి గ్రామంలో వీధి కుక్కల దాడికి మరో సుమారు 50మేకలు మృతి చెందడంతో మేకల కాపరులు భయందోళనకు గురవుతున్నారు. ప్రభుత్వం వీధి కుక్కలపై చర్యలు తీసుకోవాలని పలు గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

# అంతారం గుట్ట నుండి మొరం తరలించడంతో "భారీగా" ఆదాయం...

**- దాదాపుగా మూడున్నర కోట్ల ఆదాయం పొందిన మైనింగ్ శాఖ**

**- మైనింగ్ శాఖకు నిధులు జమ చేసిన ఆర్.అండ్.బి శాఖ**

**- మొరం తరలింపుకు అన్నీ పన్నులు చెల్లిస్తున్నాం అంటున్న ఆర్.అండ్.బి శాఖ**





తాండూరు, మేజర్ న్యూస్(అక్టోబర్ 27) :వికారాబాద్ జిల్లా తాండూరు పట్టణ సమీపంలోని అంతారం గ్రామ గుట్ట నుండి మొరం (గ్రావెల్ )ను తరలించడంతో మైనింగ్ శాఖకు భారీగా ఆదాయం సమాకూరుతుంది.ఈ గుట్ట నుండి మహబూబ్ నగర్ - చించొల్లి వరకు సాగుతున్న నేషనల్ హైవే రోడ్ నెంబర్ 167కు కొడంగల్ నుండి కోతులపూర్ వరకు సాగుతున్న నాలుగు వరుసల రోడ్ తరలిస్తున్నారు.ఇందుకుగాను రాయల్టీ, డిఎమ్ఎఫ్, ఎస్ఎంఇటీ, పర్మిట్ ఫీజుల రూపంలో నిబంధనల మేరకు ఈ పనుల బాధ్యతలు తీసుకున్న ఆర్.అండ్.బి శాఖ మైనింగ్ శాఖ కునిధులు జమ చేస్తుంది. ఇందులో భాగంగానే గత నెల 09/09/2025 వరకు మూడు కోట్ల నలభై మూడు లక్షల పన్నెండు వేల ఎనబాయ్ ఐదు రూపాయలు జమ చేశారు.ఈ మేరకు నేషనల్ హైవే మహబూబ్ నగర్ డివిజన్ ఆర్ అండ్ బి ఈఈ రమేష్ మైనింగ్ శాఖకు లెటర్ రాశారు.ప్రభుత్వం నిర్మిస్తున్న రోడ్లకు నిబంధనల మేరకు మైనింగ్ శాఖ కు నిధులు జమ చేస్తున్నారు అని తాండూరు మైనింగ్ శాఖ అధికారి సత్యనారాయణ సోమవారం నాడు పేర్కొన్నారు.అక్రమంగా మొరం ను తరలిస్తున్నారు అని కొందరు అనడంలో వాస్తవం లేదు అని పేర్కొన్నారు.మైనింగ్ శాఖకు వస్తున్న నిధులను ప్రభుత్వం మళ్ళీ వివిధ అభివృద్ధి పనులకు కేటాహిస్తుంది అని ఆయన పేర్కొన్నారు.

# చురుకుగా కొనసాగుతున్న ప్రభుత్వ ఆసుపత్రి భవన నిర్మాణం పనులు



ఆమనగల్లు, మేజర్ న్యూస్ (అక్టోబర్ 27) ఆమనగల్లు పట్టణంలో నూతనంగా నిర్మిస్తున్న 50 పడకల కమ్యూనిటీ హెల్త్ సెంటర్ భవన నిర్మాణం పనులు చురుకుగా కొనసాగుతున్నాయి. భవన నిర్మాణానికి గత ప్రభుత్వం 17.50 లక్షల రూపాయలు మంజూరు చేసిన నిర్మాణం పనులు ప్రారంభించలేదు. అనంతరం జరిగిన ఎన్నికలలో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడంతో కల్వకుర్తి ఎమ్మెల్యే గా ఎన్నికైన కసిరెడ్డి నారాయణరెడ్డి ప్రత్యేక చొరవతో కృషిచేసి భవన నిర్మాణం పనులకు జులై 10,20 24 రోజున భూమి పూజ చేశారు. నిర్మాణం పనులను ప్రారంభించిన కాంట్రాక్టర్ పనులను వేగవంతంగా చేస్తుండడంతో ఆసుపత్రి భవన నిర్మాణం పనులు చివరి దశకు చేరుకున్నాయి. మరో ఒకటి, రెండు నెలలలో భవన నిర్మాణం పూర్తి అవుతుందని సమాచారం. గతంలో ఉన్న 33 పడకల ఆసుపత్రి నీ గత ప్రభుత్వం పది పడకల ఆసుపత్రిగా కుదించారు. దీంతో పేద ప్రజలు వైద్య సేవల కోసం పడరాని పాట్లు పడ్డారు. వారి ఇబ్బందులను గుర్తించి రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం వచ్చిన వెంటనే 10 పడకల ఆసుపత్రి ని 50 పడకల ఆసుపత్రిగా మారుస్తూ ఉత్తర్వులు జారీ చేసి భవన నిర్మాణం పనులు చేపట్టడంతో తమ చిరకాల వాంఛ నెరవేరుతుందని నాలుగు మండలాల కూడలి అయిన ఆమనగల్లు ఆసుపత్రి భవనం ప్రారంభమైతే తమకు అన్ని రకాల వైద్య సేవలు అందుబాటులోకి వస్తాయని ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

# అక్రమార్కులను ఆగడాలు..!

● మేడ్చల్ కలెక్టరేట్ వద్ద పెద్ద ఎత్తున ధర్నా ● షామీర్పేట్-బొమ్మరాశిపేటలో భూకబ్జాలపై బాధితుల ఉద్ధృత ఆందోళన ● అదనపు కలెక్టర్‌కి, ఎంపీ ఈటల రాజేందర్‌కి వినతిపత్రాలు



ఈటల రాజేందర్‌కు భూభాదితుల వినతి..

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి,మేజర్ న్యూస్ (అక్టోబర్, 27):** జిల్లాలోని షామీర్పేట్, బొమ్మరాశిపేట లియోనియా పరిధిలో జరుగుతున్న బలవంతపు భూకబ్జాలు, బెదిరింపులపై లియోనియా భూబాధిత సంఘం తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. ప్రభావవంతుల అక్రమాలకు అధికారులు స్పందించకపోవడాన్ని ఖండిస్తూ బాధితులు సోమవారం జిల్లా కలెక్టరేట్ వద్ద పెద్ద ఎత్తున ధర్నా చేపట్టారు. భూకబ్జాలను నిరోధించి బాధితులకు న్యాయం చేయాలని వారు డిమాండ్ చేశారు.



ధర్నాలో పాల్గొన్న భూబాధితులు,ప్రజా సంఘాల నాయకులు మాట్లాడుతూ,.. “కొంతమంది ప్రభావవంతులు నకిలీ పత్రాలు సృష్టించి, దౌర్జన్య పద్ధతుల్లో భూములను ఆక్రమిస్తున్నారు. ప్రతిఘటించే వారిపై తప్పుడు కేసులు నమోదు చేయించి బెదిరింపులకు దిగుతున్నారు. ఇలాంటి అక్రమాలపై వెంటనే చర్యలు తీసుకోవాలి,” అని పేర్కొన్నారు.

ధర్నా అనంతరం అచ్యుత్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఎక్సలెన్స్ సెక్రటరీ డా. కపిల్ కుమార్ శర్మ బృందం జిల్లా అదనపు కలెక్టర్ డి. విజయేందర్ రెడ్డికు ప్రజావాణి కార్యక్రమంలో వినతిపత్రం సమర్పించింది. జేఈపీఎల్ కన్సార్టియం చైర్మన్ నదింపల్లి వెంకట రామరాజు, మాజీ ఎంపీ గడ్డం రంజిత్ రెడ్డి, మాజీ ఆర్‌పి దేవేంద్ర ప్రసాద్ తదితరులు భూకబ్జాలకు పాల్పడుతున్నారని వారు ఆరోపించారు.

వినతిపత్రంలో షామీర్పేట్ పోలీస్ స్టేషన్‌లో నమోదైన క్రైం నంబర్లు 357/2025, 311/2025, 180/2025 కేసులను ప్రస్తావించారు. ఈ కేసులపై స్వతంత్ర, నిష్పాక్షిక విచారణ జరిపి బాధితులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని డా. కపిల్ కుమార్ శర్మ కోరారు. “మా వద్ద ఉన్న ఆధారాలు, వీడియో ఆధారాలు స్పష్టంగా నేరాన్ని నిరూపిస్తున్నాయి. అయినప్పటికీ విచారణ నెమ్మదిగా సాగుతోంది. మీరు స్వయంగా పర్యవేక్షిస్తే న్యాయం జరుగుతుంది,” అని ఆయన కలెక్టర్‌ను వేడుకున్నారు.



ప్రజావాణిలో అదనపు కలెక్టర్‌కి వినతి పత్రం సమర్పణ..

ధర్నాలో ప్రజా సంఘాలు, కార్మిక సంఘాలు, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. సిపిఐ మాజీ జిల్లా అధ్యక్షుడు సాయిలు గౌడ్, సిపిఎం ప్రతినిధి కృష్ణప్ప, మాజీ ఉపసర్పంచ్ రవికిరణ్ రెడ్డి, భూబాధితుల గౌరవ అధ్యక్షుడు మర్రి వెంకట స్వామి, ప్రమోద్ గౌడ్, రామలింగం తదితరులు బాధితులతో కలిసి ధర్నాలో పాల్గొన్నారు. “భూమి కోల్పోయినా ధర్మం కోల్పోమని” నినాదాలు చేశారు. ధర్నా అనంతరం లియోనియా భూ బాధిత బృందం మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యుడు ఈటల రాజేందర్ నివాసానికి వెళ్లి ఆయనకు వినతిపత్రం అందజేసింది. భూకబ్జాదారులపై కఠిన చర్యలు తీసుకోవాలని, బాధితుల భద్రతకు తక్షణ చర్యలు తీసుకోవాలని ఆయనను కోరారు.

ఈ సందర్భంగా ఈటల రాజేందర్ మాట్లాడుతూ, “ప్రజల న్యాయపోరాటానికి నేను అండగా ఉంటాను. ఎవరు ఎంత ప్రభావవంతులైనా చట్టం ముందు సమానమే,” అని హామీ ఇచ్చారు. ధర్నాకు ప్రజా సంఘాలు, సామాజిక సంస్థలు మద్దతు ప్రకటించాయి. “ప్రభుత్వం నిష్పాక్షిక విచారణ చేసి అక్రమార్కులపై చర్యలు తీసుకుంటేనే ప్రజా విశ్వాసం నిలుస్తుంది,” అని ప్రజా సంఘాల నాయకులు పేర్కొన్నారు.



# అంగన్‌వాడీ భవన నిర్మాణానికి శంకుస్థాపన



**కొడంగల్, మేజర్ న్యూస్ (అక్టోబరు 27):** కొడంగల్ మున్సిపల్ పరిధిలోని 12వ వార్డులో రూ.20 లక్షలతో అంగన్‌వాడీ భవన నిర్మాణానికి కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఎన్.ప్రశాంత్, మాజీ ఎంపీపీ ముద్దప్పదేశ్‌ముఖ్ సోమవారం శంకుస్థాపన చేశారు. భవన నిర్మాణ పనుల్లో నాణ్యత పాటిస్తూ త్వరితగతిన పూర్తి చేయాలని కాంట్రాక్టర్‌కు సూచించారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ జాతీయ కార్యదర్శి కృష్ణంరాజు, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు నయీమ్, వర్కింగ్ ప్రసిడెంట్ దాము, మున్సిపల్ మాజీ వైస్ చైర్‌పర్సన్ ఉషారాణి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఆసిఫ్‌ఖాన్, కాంగ్రెస్ మండల ప్రచార కార్యదర్శి ఎస్.సోమశేఖర్, మున్సిపల్ మాజీ కౌన్సిలర్ శంకర్‌నాయక్, కాంగ్రెస్ పట్టణ ప్రధాన కార్యదర్శి రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి సహకారంతో ... గాజీపూర్‌లో తాగునీటి సమస్య పరిష్కారం



పెద్దేముల్,మేజర్ న్యూస్ (ఆక్టోబర్ 27)ః

పెద్దేముల్ మండల గాజీపూర్ గ్రామంలో స్థానిక ఎమ్మెల్యే బుయ్యని మనోహర్‌రెడ్డి సహకారంతో తాగునీటి సమస్య పరిష్కారం అయిందని మాజీ మండల కో- ఆక్షన్ సభ్యుడు నషీర్, నాయకులు ప్రకాష్‌రెడ్డి, మాజీ ఉప సర్పంచ్ లాల్‌రెడ్డి, విష్ణువర్ధన్‌రెడ్డితో పాటు పలువురు సోమవారం తెలియచేశారు. గాజీపూర్ 1వ వార్డులో గత కోంత కాలంగా బోరు మోటార్ పాడై వార్డు సభ్యులు నీటి సమస్యతో ఇబ్బందులు పడ్డారు. ఈ విషయాన్ని నాయకులు ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లండతో వెంటనే ఎమ్మెల్యే స్పందించి నీటి సమస్య పరిష్కరించడం జరిగిందన్నారు.కోత్త మోటార్ బిగించి నీటి సమస్యను తీర్చడం జరిగిందన్నారు. గ్రామంలో ఏ సమస్యలు ఉన్నా తప్పకుండా పరిష్కారం కోసం తప్పకుండా కృషి చేస్తామని పలువురు తెలిచేశారు. ఇందుకు గ్రామ ప్రజల సహకారం ఉండాలన్నారు.

# పెద్దేముల్ మండలంలో... మండల సమైఖ్య అధ్వర్యంలో 2000 వేల సోనాలి రకం కోడి పిల్లల పంపిణి ...



పెద్దేముల్ మండల మంబాపూర్ గ్రామాలల్లో కోడి పిల్లలను పంపిని చేస్తున్న దృశ్యం

**పెద్దేముల్,మేజర్ న్యూస్ (ఆక్లోబర్ 27)ః**

పెద్దేముల్ మండలంలోని మంబాపూర్, జనగాం, గాజీపూర్, గిర్మాపూర్, తట్టెపల్లి, పెద్దేముల్, బండమిదిపల్లితో పాటు పలు గ్రామాలల్లో సోమవారం మండల సమైఖ్య అధ్వర్యంలో డ్వాక్ర సంఘ సభ్యులకు సోనాలి రకం కోడి పిల్లలను మండల సమైఖ్య సంఘం అధ్యక్షురాలు పావని, ఏపీఎం శివయ్య , డీపీఎం శేఖర్, సీసీలు లక్ష్మయ్య, వెంకటేష్, మాణిక్‌రెడ్డి, మంజుల, స్వప్న, ఆనంతయ్య, వీరప్ప, బాల్‌రాజ్, వివోఏలు ఆశీఫా, ఆంజన్‌కుమార్, ఇస్మాయిలప్ప, సుజాత, స్వప్నతో పాటు ఓబిలు తదితరులు పాల్గోని కోడి పిల్లలను సంఘం సభ్యులకు పంపిణి చేశారు.ఓ సభ్యురాలుకు రెండు వేల విలువ గల 20 కోడి పిల్లలను అందచేయడం జరిగిందన్నారు. సోనాలి రకం కోడి పిల్ల ఖరీదు రూ.100 ఉంటుందన్నారు. ప్రతి నెల గ్రామ సంఘంలో ఈ డబ్బులను కట్ట వలసి ఉంటుందని తెలియచేశారు. పెద్దేముల్ మండలంలో మొత్తం 2000వేల కోడి పిల్లలను అందచేయడం జరిగిందని సమైఖ్య సీసీల ద్వార తెలసింది. ప్రతి సంఘం సభ్యురాలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలన్న ఉద్దేశంతో ప్రభుత్వం అందచేయడం జరుగుతుందన్నారు.

# ప్రజల నమ్మకాన్ని నిలబెట్టాల్సిన బాధ్యత మనందరి పైనే మేడ్చల్ జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి

## ప్రజావాణి అర్జీలపై సత్వర చర్యలు తీసుకోవాలని ఆదేశం



**మేడ్చల్ జిల్లా ప్రతినిధి,మేజర్ న్యూస్ (సెప్టెంబర్, 27):**

మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలో ప్రజావాణి కార్యక్రమంలో స్వీకరించిన అర్జీలను జాప్యం లేకుండా పరిశీలించి సత్వర పరిష్కారం చూపాలని జిల్లా అదనపు కలెక్టర్ డి. విజయేందర్ రెడ్డి సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు.

సోమవారం మేడ్చల్ కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై తమ భూసంబంధ, రెవెన్యూ, సంక్షేమ, గృహ మరియు పలు ఇతర సమస్యలను వివరించారు. డిఆర్ఓ హరిప్రియతో కలిసి అదనపు కలెక్టర్ సహా అధికారులు మొత్తం 138 దరఖాస్తులను స్వీకరించారు. ప్రజల అర్జీలను శ్రద్ధగా విని సంబంధిత శాఖల అధికారులకు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి మాట్లాడుతూ,.. “ఎంతో వ్యయప్రయాసలకోర్చుకొని ప్రజలు తమ సమస్యలకు పరిష్కారం కావాలనే నమ్మకంతో మన వద్దకు వస్తున్నారు. వారి నమ్మకాన్ని నిలబెట్టడం మనందరి బాధ్యత” అని పేర్కొన్నారు. అర్జీల పరిశీలనలో ఏ విధమైన జాప్యం జరగకూడదని, తిరస్కరించాల్సిన దరఖాస్తుల విషయంలో తిరస్కరణకు గల కారణాలను తప్పనిసరిగా అర్జీదారులకు వివరించాలని ఆయన సూచించారు.

ప్రజావాణి ద్వారా ప్రజలకు న్యాయం జరిగేలా ప్రతి శాఖా అధికారి కృషి చేయాలని ఆయన స్పష్టం చేశారు. స్వీకరించిన దరఖాస్తులపై తీసుకున్న చర్యల వివరాలను ఆన్‌లైన్‌లో వెంటవెంటనే నమోదు చేయాలని, తద్వారా అర్జీదారులు తమ అర్జీ పురోగతిని తెలుసుకునే సౌలభ్యం కల్పించాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో లా ఆఫీసర్ చంద్రావతి, వివిధ శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# భర్తను ఉరి వేసిన భార్య...ఆత్మహత్యలా నాటకం

**- "మద్యం మత్తులో గొడవ.. ఆ తర్వాత దారుణం" - "నేరానికి ఉపయోగించిన తాడు, చున్నీ స్వాధీనం"**

**- "అనుమానాలు, మద్యం మత్తు, కుటుంబ కలహం.. హత్యగా మలిచిన దర్యాప్తు"**



బాలాపూర్, మేజర్ న్యూస్ (అక్టోబర్ 27): భర్త తరచూ తిట్లు, అనుమానాలు భరించలేక భార్య హత్యకు పాల్పడిన ఘటన మీర్‌పేట్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది.
ప్రాథమికంగా ఆత్మహత్యగా కనిపించిన ఈ కేసు, పోలీసుల దర్యాప్తుతో భయంకర నిజం బయటపడింది.
మీర్ పేట్ సీఐ శంకర్ కుమార్ నాయక్ వెల్లడించిన వివరాలు.. బాలాపూర్ మండలం జిలెలగూడలో నివసించే అలంపల్లి విజయ్‌కుమార్ (42) అనే ఆటోడ్రైవర్ అక్టోబర్ 20న అనుమానాస్పద స్థితిలో మృతిచెందాడు. ఈ ఘటనపై మృతుడి తల్లి అలంపల్లి సత్యమ్మ (70) పోలీసులకు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేశారు. పోలీసులు సంఘటనా స్థలాన్ని పరిశీలించి, మృతదేహాన్ని ఉస్మానియా ఆసుపత్రికి తరలించి పోస్ట్‌మార్టం నిర్వహించారు. పోస్ట్‌మార్టం నివేదికలో మెడపై తాడుతో ఉరి గురుతులు కనిపించడంతో హత్య కోణం బలపడిందినీ పేర్కొన్నారు. సదురు విచారణలో భాగంగా అక్టోబర్ 26న మృతుడి తమ్ముడు అలంపల్లి విజయ్ భాస్కర్ పోలీసులకు కీలక సమాచారం అందించాడు. తన వదిన అలంపల్లి సంధ్య (34) తాను భర్తను చంపినట్టు తనతో ఒప్పుకుందని తెలిపాడు. దీంతో కేసు సందేహాస్పద మరణం ( సెక్షన్.194 బి ఎన్ ఎస్ ఎస్ ) నుంచి హత్య ( సెక్షన్.103(1), 238 బిఎన్ ఎస్ ఎస్ )గా మార్చారు. పోలీసులు సంధ్యను అరెస్ట్ చేసి విచారించగా ఆమె నేరాన్ని అంగీకరించింది. తన భర్త నిరంతరం అనుమానాలు వ్యక్తం చేస్తూ, సహోద్యోగితో సంబంధం ఉందని తప్పుడు ఆరోపణలు చేస్తాడని తెలిపింది.



మద్యం మత్తులో తరచూ తిట్టి, కొడతాడని, ఆత్మహత్య చేస్తానని బెదిరించేవాడని తెలిపిందినీ పోలీసులు పేర్కొన్నారు. అక్టోబర్ 19 రాత్రి భర్త మద్యం మత్తులో గొడవ పెట్టుకున్నప్పుడు, సంధ్య అతన్ని మొదట చున్నీతో, ఆ తర్వాత తాడుతో ఉరి వేసి చంపిందని ఒప్పుకుంది. తరువాత కుటుంబ సభ్యులను మోసం చేస్తూ, భర్త స్నానాల గది దగ్గర మూర్ఛపోయినట్టు నటించి ఆసుపత్రికి తరలించింది. అయితే వైద్యులు అప్పటికే మరణించినట్లు ధృవీకరించారు. సంధ్య ఇచ్చిన ప్రకారం పోలీసులు ఆమె ఇంట్లో నుండి హత్యకు ఉపయోగించిన తాడు, చున్నీని స్వాధీనం చేసుకున్నారు. అక్టోబర్ 27న మధ్యాహ్నం 2 గంటలకు సంధ్యను అరెస్ట్ చేసి కోర్టులో హాజరుపరిచారు. కోర్టు ఆమెను 14 రోజుల జ్యుడీషియల్ రిమాండ్లోకి పంపియమన్నారు. మీర్‌పేట్ సీఐ శంకర్ కుమార్ నాయక్ తో పాటు పోలీసులు మరిన్ని మెడికల్, ఫోరెన్సిక్ ఆధారాలు సేకరిస్తూ, పూర్తి ఛార్జ్‌షీట్ సిద్ధం చేస్తామన్నారు.

## క్రాంప్టన్‌కి రూ.445 కోట్ల భారీ సోలార్ రూఫ్‌టాప్ ఆర్డర్

Crompton

ఖైరతాబాద్ మేజర్ న్యూస్ : పునరుత్పాదక ఇంధన రంగంలో మరో ముందడుగు వేసిన క్రాంప్టన్ గ్రీవ్స్ కన్స్యూమర్ ఎలక్ట్రికల్స్ లిమిటెడ్ రూ.445 కోట్ల విలువైన సోలార్ రూఫ్‌టాప్ ప్రాజెక్ట్ ఆర్డర్‌ను సాధించింది. ఆంధ్రప్రదేశ్‌లో 40,000 గృహాల్లో 2 కిలోవాట్ల ఆన్‌గ్రిడ్ సోలార్ వ్యవస్థలను ఏర్పాటు చేయనున్న ఈ ప్రాజెక్ట్ కంపెనీ పోర్ట్‌ఫోలియోలోనే అతిపెద్దదిగా నిలిచింది. 77 మెగావాట్ల సామర్థ్యంతో అమలుకానున్న ఈ ప్రాజెక్ట్ ద్వారా గృహ వినియోగదారులకు స్థిరమైన, పర్యావరణ హితమైన విద్యుత్ సరఫరా అందించనున్నారు. సోలార్ విభాగంలో అడుగుపెట్టిన రెండు నెలల్లోనే ఇంత పెద్ద ఆర్డర్ పొందడం క్రాంప్టన్ వేగవంతమైన ఎదుగుదలను ప్రతిబింబిస్తుందని సంస్థ పేర్కొంది. దేశంలో సోలార్ రూఫ్‌టాప్ మార్కెట్ విలువ రూ.20,000%–%25,000 కోట్లకు చేరుకోగా, సంవత్సరానికి సుమారు 20 శాతం వృద్ధి చెందుతోందని కంపెనీ తెలిపింది. గృహాల్లో పునరుత్పాదక ఇంధన వినియోగం పెరుగుతున్న తరుణంలో, ఈ ప్రాజెక్ట్ క్రాంప్టన్ స్థిరమైన ఇంధన పరిష్కారాలను విస్తరించడానికి కీలకంగా మారనుంది. ఈ సందర్భంగా కంపెనీ మేనేజింగ్ డైరెక్టర్, సిఇఒ ప్రోమీత్ ఘోష్ మాట్లాడుతూ "ఈ రూ.445 కోట్ల మైలురాయి ప్రాజెక్ట్ పునరుత్పాదక ఇంధన రంగంలో మా నిబద్ధతను, సామర్థ్యాన్ని ప్రతిబింబిస్తుంది. దేశ వ్యాప్తంగా స్థిరమైన ఇంధన పరిష్కారాలను విస్తరించడంలో ఇది మరో కీలక ఘట్టం" అని అన్నారు. లైటింగ్ బిజినెస్ యూనిట్ హెడ్ షలీన్ నాయక్ మాట్లాడుతూ "40,000 గృహాల్లో నాణ్యమైన, భద్రతతో కూడిన సోలార్ వ్యవస్థలను అమలు చేయడానికి మా బృందం సన్నద్ధమైంది. ఈ ప్రాజెక్ట్ క్రాంప్టన్ ఇంధన సామర్థ్యాన్ని, అమలు నైపుణ్యాన్ని మరింత బలోపేతం చేస్తుంది" అని తెలిపారు. 85 ఏళ్ల వారసత్వం కలిగిన క్రాంప్టన్ గ్రీవ్స్ సంస్థ, స్మార్ట్ మరియు పర్యావరణహిత ఇంధన పరిష్కారాల ద్వారా భారతదేశ పునరుత్పాదక ఇంధన లక్ష్యాలకు తన వంతు సహకారం అందిస్తోంది.

## నిరుద్యోగ యువత స్వయం ఉపాధిపై దృష్టి సారించాలి : ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి






మల్కాజిగిరి, మేజర్ న్యూస్: నిరుద్యోగ యువత స్వయం ఉపాధిపై దృష్టి సారించి, ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు కృషి చేయా లని మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. సోమవారం సాయంత్రం మౌలాలి కమాన్ వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన హెచ్.బి ట్రేడర్స్ ను ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సంద ర్భంగా ఎమ్మెల్యే రాజశేఖర్ రెడ్డి మాట్లాడు తూ, యువత వ్యాపార రంగంలో ముందుకు రావడం ఆనం దకరమని దుకాణ నిర్వాహ కులు హబీబుద్దీన్ ను అభినందించారు. వ్యాపారులు నాణ్యతతో కూడిన వస్తువుల ను, సరసమైన ధరలకు విక్రయిస్తే కస్టమర్ల ఆదరణ లభిస్తుందన్నారు. మీ వ్యాపారం దినదినాభివృద్ధి చెందాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే, దుకాణం యజమానికి శుభాకాం క్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో దుకాణ యజమానులు మహ్మద్ హబీబ్ బుద్దీన్, అజీముద్దీన్, బీఆర్ఎస్ నాయకులు భాగ్యానంద్ రావు, అమీనుద్దీన్, ఇబ్రహీం, ఆదినారాయణ, గౌలీకర్ దినేష్, అలీమ్ తదితరులు పాల్గొన్నారు.

## ధర్మాచరణ ద్వారానే మానవ మనుగడ

**జగద్గురు శ్రీ విధుశేఖర భారతీ స్వామి**



నల్లకుంట, మేజర్ న్యూస్: ధర్మాచరణ ద్వారానే మానవ మనుగడ సాధ్యమవుతుందని జగద్గురు శ్రీ విధుశేఖర భారతీ మహాస్వామి పేర్కొన్నారు. శృంగేరి పీఠాధిపతి జగద్గురు శ్రీ విధుశేఖర భారతి మహాస్వామి ధర్మ విజయ యాత్ర 2025 లో భాగంగా నల్లకుంట లోని శంకరమఠంకు విచ్చేసిన సందర్భంగా శంకరమఠం ప్రాంగణంలో పలు విశేష కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. సోమవారం గురువందనం కార్యక్రమం నిర్వహించారు. అనంతరం స్వామి అనుగ్రహణ భాషణం చేశారు. స్వార్థ చింతన విడనాడి ధర్మ మార్గంలో ప్రయాణం కొనసాగించాలని తెలిపారు. ధర్మం, మోక్షం, పుణ్యం, జ్ఞానం, సంప్రదాయం తదితర అంశాలను స్వామి భక్తజనరంజకంగా వివరించారు. అనంతరం స్వామి శ్రీ చంద్రశేఖర మౌళీశ్వర అభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శంకరమఠం ధర్మాధికారి చింతలపాటి శ్రీనివాసమూర్తి, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. ఉదయం పలువురు ప్రముఖులు స్వామి వారిని దర్శించుకున్నారు. ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా నల్లకుంట సర్కిల్ ఇన్స్పెక్టర్ కె.మారుతి ప్రసాద్ ఆధ్వర్యంలో పోలీసులు భారీ బందోబస్తు నిర్వహిస్తున్నారు.

# బోరబండలో కాంగ్రెస్ ఇంటింటి ప్రచారం

**▶▶ అభివృద్ధిని చూసి ఓటు వేయండి : ఎంపి మల్లు రవి ▶▶ ప్రచారంలో దూసుకుపోతున్న నవీన్ యాదవ్**

**▶▶ ఇంటింటి ప్రచారంలో ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, బాబా ఫసియుద్దీన్**






బోరబండ, మేజర్‌న్యూస్ : జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి చేసి ఓటు వేయాలని ఎంపి మల్లు రవి అన్నారు. సోమవారం బోరబండ డివిజన్ పరిధిలోని సైట్–4, సైట్–5లో నాగర్ కర్నూల్ ఎంపి మల్లు రవి, పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్, ఏఐసిసి జాతీయ కో–ఆర్డినేటర్ పి.వి. రవిశేఖర్‌రెడ్డి, మాజీ మేయర్ బాబా ఫసియుద్దీన్‌తో కలిసి ఇంటింటి ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపి మల్లు రవి మాట్లాడుతూ జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో జరుగున్న పనులు చూసి కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్‌ను అధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ప్రజా పాలనలో రాష్ట్రం అభివృద్ధి పథంలో ముందుకు వెళ్తుందని అర్హులైన ప్రజలందరికీ సంక్షేమ పథకాలు అందుతున్నాయని అన్నారు. ప్రజలకు మంచిపనులు చేసిన తరువాతే ఓట్లు అడిగే హక్కు తమకే ఉందని అన్నారు. ప్రజలను మరోసారి మోసం చెయ్యాలని చూస్తున్న బిఆర్ఎస్‌కు బుద్ధి చెప్పాలని నవీన్ యాదవ్‌ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో బాబా ఫసియుద్దీన్ సతీమణి హబీబా సుల్తానా, డివిజన్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, మహిళా నాయకురాలు, అభిమానులు పాల్గొన్నారు.

## నవీన్ యాదవ్‌ను అధిక మెజారిటీతో గెలిపించాలి

**ఏఐసిసి కో–ఆర్డినేటర్ డాక్టర్ రవి శేఖర్‌రెడ్డి**



బోరబండ, మేజర్‌న్యూస్ : అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాలు, జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో జరుగున్న పనులు చూసి కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్‌ను అధిక మెజారిటీతో గెలిపించాలని ఏఐసిసి జాతీయ కో–ఆర్డినేటర్ పి.వి. రవిశేఖర్‌రెడ్డి అన్నారు. సోమవారం యూసుఫ్‌గూడలో జరిగిన సమావేశంలో అరకు మాజీ ఎమ్మెల్యే గంగాధర స్వామి, గ్రేటర్ హైదరాబాద్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి దేనేష్ కుమార్‌తో కలిసి మాట్లాడుతూ ప్రజా పాలనలో రాష్ట్రం అభివృద్ధి పథంలో ముందుకు వెళ్తుందని అర్హులైన ప్రజలందరికీ సంక్షేమ పథకాలు అందుతున్నాయని అన్నారు. ప్రజలకు మంచిపనులు చేసిన తరువాతే ఓట్లు అడిగే హక్కు తమకే ఉందని అన్నారు. ప్రజలను మరోసారి మోసం చెయ్యాలని చూస్తున్న బిఆర్ఎస్‌కు బుద్ధి చెప్పాలని నవీన్ యాదవ్‌ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు లవకుమార్, సుభాష్ పాల్గొన్నారు.

# చర్యల పేరుతో అధికారుల సెటిల్మెంట్‌లు..!




వికారాబాద్, మేజర్‌న్యూస్ (అక్టోబర్ 27)ః వికారాబాద్‌లో కొన్ని శాఖలలో విధులు నిర్వహిస్తున్న అధికారుల తీరు మారింది. గతంలో అధికారులు పారదర్శకంగా ప్రభుత్వ నిబంధనల ప్రకారం వారి విధులు నిర్వహించేవారు. ఒక్కప్పుడు అవినీతి, అక్రమాలు చేయాలంటే ప్రభుత్వ నిబంధనల ప్రకారం కఠిన చర్యలు ఉంటాయని అక్రమార్కులకు భయం ఉండేది. కాని ప్రస్తుతం కొన్ని శాఖలలోని అధికారులు సెటిల్మెంట్‌ల సాంస్కృతిని తెచ్చారు. ఇటీవలి కాలంలో అవినీతి, అక్రమాలపై చర్యలు తీసుకోవాల్సిన అధికారులు స్వయంగా అదే అక్రమాలలో భాగస్వాములుగా మారుతున్నారనే తీవ్ర ఆరోపణలు వెలువడుతున్నాయి. వివిధ పత్రికలలో, సోషల్ మీడియాలో జిల్లాలో అక్రమ నిర్మాణాలు, అవినీతి కేసులు, అక్రమ వ్యాపారాలపై వార్తలు వెలువడితే చాలు వారితో కుమ్మక్కై డీల్ మాట్లాడుకుంటున్నారు. ఒకవైపు అక్రమార్కులపై చర్యలు తీసుకుంటామని చెబుతూ మరోవైపు పైస్థాయి అధికారుల నుండి ఒత్తిడి ఉంది త్వరగా సెటిల్మెంట్ చేసుకోవాలని రహస్య ఒప్పందాలు చేసుకొని సర్దుబాటు వ్యవస్థ కల్పిస్తున్నారు. ఈ విధంగా అధికారులు వ్యవహరిస్తున్న తీరుతో అవినీతి, అక్రమాలకు పాల్పడే వ్యక్తులు కూడా అవినీతి చేసేందుకు వెనుకాడటం లేదు.

కొంతమంది అధికారులు మొదట అక్రమాలను గుర్తించి, నోటీసులు సమర్పిస్తున్నట్లు చూపించి తరువాత సంబంధిత వ్యక్తులతో రహస్య ఒప్పందాలు చేసుకొని, నిశ్శబ్దంగా వ్యవహరిస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇందులో ముఖ్యంగా మున్సిపల్, పంచాయతీ రాజ్, ఎక్సైజ్, వైద్య ఆరోగ్య శాఖ, రెవెన్యూ శాఖల అధికారులు సెటిల్మెంట్‌ల వ్యవస్థలో మొదటి స్థానంలో ఉన్నట్లు ప్రజలు ఆరోపిస్తున్నారు. ఈ శాఖలలో కొందరు అధికారులు ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించే వారిపై తూతూమంత్రంగా నోటీసులు జారి చేసి తరువాత వారితో ఒప్పందాలు చేసుకున్న సంఘటనలో ఎన్నో ఉన్నాయి. ఈ మధ్య వికారాబాద్ మండల పరిధిలోని గొట్టిముక్ల గ్రామంలో వెలసి అక్రమ రీసార్ట్‌పై ఒక పత్రికలో వార్తకథనాలు వెలువడితే సంబంధిత కొందరు అధికారులు రీసార్ట్ నిర్వహకులతో సెటిల్మెంట్ చేసుకున్నట్లు ఆరోపణలు ఉన్నాయి.

అందుకు గాను ఇప్పటి వరకు అక్రమ రీసార్ట్‌పై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంతో వారిపై ఉన్న అనుమానాలకు బలం చేకూరుతుంది. అదేవిధంగా వికారాబాద్ మున్సిపాలిటీలో అక్రమ నిర్మాణాలపై నోటీసులు ఇచ్చిన చేతులు దులుపుకున్న సంఘటనలో ఎన్నో ఉన్నాయి. ఇలాంటి సెటిల్మెంట్ల వ్యవహారం వికారాబాద్‌లో జోరుగా కొనసాగుతుంది. గ్రామ, పట్టణ స్థాయిలో కూడా ఈ సెట్‌టిల్మెంట్ సంస్కృతి వేగంగా పెరుగుతుండటంపై ప్రజల్లో ఆందోళన నెలకొంది. అక్రమ నిర్మాణాలు, రిసార్ట్‌లు, రోడ్డు పనులు, టెండర్ లావాదేవీలలో అవినీతి బహిర్గతం అయ్యాక కూడా అధికారులు సంబంధిత వ్యక్తులపై ఎలాంటి చర్యలు తీసుకోకుండా వారితో ఒప్పందాలు చేసుకున్న ఉదంతాలు తరచూ వినిపిస్తున్నాయి. ప్రజల డబ్బుతో జరిగే ప్రభుత్వ పనుల్లో అవినీతి బయటపడితే కఠిన చర్యలు తీసుకోవాలి కానీ వ్యవస్థలోని కొందరు అధికారులు అక్రమాలపై చర్యలు తీసుకోవడం కంటే అవే అక్రమాల లాభం పొందడమే లక్ష్యంగా పెట్టుకుంటున్నారు. దీన్ని ఫలితంగా పారదర్శకత, న్యాయం అనే పదాలు కేవలం పత్రాలకే పరిమితమైపోతున్నాయి. ప్రజల పన్నుల రూపంలో ప్రభుత్వానికి వెళ్లే నిధులు నిజంగా ప్రజల సేవలో వినియోగించబడాలంటే ఇలాంటి "సెట్‌టిల్మెంట్ అధికారుల"పై కఠిన చర్యలు తీసుకోవాలని, ఉన్నతస్థాయి విచారణ అవసరమని సామాజిక విద్యావంతులు డిమాండ్ చేస్తున్నారు.

- అక్రమాలపై పత్రికల్లో వార్తలొస్తే అధికారులు రహస్య ఒప్పందాలు..
- "వికారాబాద్‌లో పెరుగుతున్న సెటిల్మెంట్ సంస్కృతి
- అధికారులు ఇచ్చే నోటీసులు అంతా నాటకమేనా..?
- మున్సిపల్, పంచాయతీ రాజ్, ఎక్సైజ్, వైద్య ఆరోగ్య, రెవెన్యూ శాఖలలో పెరిగిన సెటిల్మెంట్‌ల అధికారులు..!
- వికారాబాద్‌లో విస్తరిస్తున్న అధికారుల సర్దుబాటు వ్యవస్థ

# దోమలో శివనామ స్మరణ



దోమ, మేజర్‌న్యూస్ (అక్టోబర్ 27)ః కార్తీక మాస పర్వదినాన్ని పురస్కరించుకొని తొలి సోమవారం కావడంతో దోమ మండల కేంద్రంలోని శివాలయంలో భక్తులు భ్రమ రాంభ సమేత శ్రీ మల్లి కార్జున స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామి వారికి పంచామృతాలతో అభిషేకం నిర్వహించి, వివిధ రంగుల పూలతో అలంకరణ చేశారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ తెలుగు మాసాలలో అత్యంత పుణ్య ప్రధమైన మాసం కార్తీక మాసమని,దీనిని కౌముది, వెన్నెల మాసమని కూడా పిలుస్తారని, పరమశివుడికి, విష్ణు మూర్తికి అత్యంత ప్రీతికరమైన మాసమన్నారు. ఈ మాసంలో నది సంగమ స్థానంలో స్నానం ఆచరించడం వల్ల పది రెట్లు ఎక్కువ ఫలితాన్ని ఇస్తుందన్నారు. ఈ పూజ కార్యక్రమంలో అర్చకులు గౌర్వార్ రాఘవేందర్ రావ్, కాంగ్రెస్ జిల్లా అధికార ప్రతినిధి ఈడిగి రమేష్ గౌడ్, కోట్ల యాదయ్య గౌడ్,బస్వరాజ్, బాల్ రాజ్ గౌడ్, అశోక్ గౌడ్,మహిళలు గౌర్వార్ ప్రియాంక, అంజుల,పండుగల చిట్టెమ్మ,గంగం రెడ్డి పల్లి సుశీల,జయరాణి,గౌతమి,అర్వి,తదితరులు పాల్గొన్నారు.

# చలో హైదరాబాద్ నవంబర్ 1న



దోమ, మేజర్‌న్యూస్ (అక్టోబర్ 27)ః సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ గవాయి పైన జరిగిన దాడిని ఖండిస్తూ చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని విజయవతం చేయాలని దోమ మండల ఇన్చార్జి బొంపల్లి వెంకటేష్ అన్నారు. సి. జె ఐ మీద దాడి అంటే దళితుల అందరి మీద దాడి దళితుల ఆత్మగౌరవం కాపాడుకోవడం కంటే మనకు మించింది మరేమీ లేదన్నారు. నవంబరు 1న హైదరాబాదులో జరగబోయే కార్యక్రమాన్ని ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీల అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చెయ్యాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో దోమ మండల ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు ఆర్ బందయ్య, ఉపాధ్యక్షులు బొంపల్లి వెంకటేష్ ,దోమ మండల నాయకులుదస్తయ్య,విక్కీ రాములు, శేఖర్, టి.శ్రీనివాస్, దస్తగిరి, నర్సింలు,కృష్ణయ్య,మహేష్,కృష్ణ,శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# మాగంటి సునీతకు మద్దతుగా ఇంటింటి ప్రచారం

**ఘట్‌కేసర్ రూరల్, మేజర్ న్యూస్ (అక్టోబర్ 27) :**
జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీతకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని ఘట్‌కేసర్ మాజీ జెడ్పీటీసీ మంద సంజీవరెడ్డి, సర్పంచుల సంఘం మాజీ అధ్యక్షుడు, కొర్రెముల మాజీ సర్పంచ్ ఓరుగంటి వెంకటేష్ గౌడ్ లు పిలుపునిచ్చారు. సోమవారం వారు మండల బీఆర్ఎస్ నాయకులతో కలిసి జూబ్లీహిల్స్ నియోజకవర్గంలోని వెంగళరావు నగర్ డివిజన్ యాదగిరి నగర్ కాలనీ 141, 142, 143 బూతుల పరిధిలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఓటర్లను కలుసుకుని బీఆర్ఎస్ ప్రభుత్వం అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. కాంగ్రెస్ పార్టీ అన్ని రంగాల్లో విఫలమైందని, ఈ ఉపఎన్నికల్లో బీఆర్ఎస్‌ను గెలిపించి అధికార కాంగ్రెస్‌కు గట్టి చెక్ ఇవ్వాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు శత్రజ్ఞ, యువ నాయకుడు పులకండ్ల కీర్తన్ రెడ్డి, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# మున్సిపల్ ఎన్నికలు వెంటనే జరపాలంటూ విజ్ఞప్తి

## ప్రజలు ఇబ్బందుల్లో... తక్షణ చర్యలు తీసుకోవాలని మాజీ ప్రజాప్రతినిధుల వినతిపత్రం

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (అక్టోబర్, 27):**
మేడ్చల్ కలెక్టరేట్‌లో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో సోమవారం, జిల్లాలోని కొంపల్లి, దూలపల్లి, గుండ్లపోచంపల్లి, దుండిగల్ మునిసిపాలిటీలలో ఎన్నికలు తక్షణం నిర్వహించాలని పలు మాజీ ప్రజాప్రతినిధులు జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించారు. ఎన్నికలు జరగకపోవడంతో ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజా ప్రతినిధులు లేకపోవడంతో స్థానిక సమస్యలు పరిష్కారంలేకుండా వాయిదా పడుతున్నాయని, ఎన్నికలు జరిపి కొత్త స్థానిక సంస్థలు ఏర్పడితేనే అభివృద్ధి పునఃప్రారంభమవుతుందని సూచించారు.

వార్డుల విభజన, రిజర్వేషన్ల ప్రక్రియ పూర్తయిన వెంటనే ఎన్నికల షెడ్యూల్ ప్రకటించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని, ఎన్నికల అధికారులను వారు కోరారు.

ఈ సందర్భంగా మాజీ ప్రజాప్రతినిధులు కొంపల్లి మాజీ సర్పంచ్ జెమ్మి నాగామణి, దుండిగల్ మాజీ సర్పంచ్ కావలి గణేష్, గుండ్లపోచంపల్లి మాజీ సర్పంచ్ బైరి ఈశ్వర్, మేడ్చల్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ యు. సత్యనారాయణ, శామీర్పేట మాజీ జడ్పీటీసీ మహంకాళి అనిత లాలయ్య, మేడ్చల్ మున్సిపల్ మాజీ కౌన్సిలర్ జాకట దేవరాజ్, లింగపూర్ మాజీ వార్డ్ మెంబర్ యు. మహేష్, దూలపల్లి మాజీ వార్డ్ మెంబర్ బి. మదుసూదన్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రారంభమైన ఉమ్మడి రంగారెడ్డి జిల్లా పురుషుల ఖో - ఖో శిక్షణ శిబిరం



**శామీర్ పేట, మేజర్ న్యూస్ (అక్టోబర్ 27):** మేడ్చల్ జిల్లా తూము కుంట మున్సిపాలిటీ పరిధిలోని జడ్.పి. హై స్కూల్ గ్రౌండ్ లో ఉమ్మడి రంగారెడ్డి జిల్లా పురుషుల ఖో - ఖో శిక్షణ శిబిరం జిల్లా ఖో - ఖో సంఘం ఉపాధ్యక్షుడు గుర్రం సత్తిరెడ్డి, సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ...,. పెద్దపల్లి లోని ఇండియా మిషన్ సెకండరీ స్కూల్ గ్రౌండ్ లో వచ్చేనెల 6వ తేదీ నుండి 9 వరకు జరిగేటటువంటి 58 వ రాష్ట్రస్థాయి సీనియర్ ఖో - ఖో పాల్గొనేటటువంటి ఉమ్మడి రంగారెడ్డి జిల్లా పురుషుల జట్టుకు 10 రోజుల పాటు శిక్షణ ఇస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ శిక్షణా శిబిరంలో పాల్గొన్నటు వంటి క్రీడాకారులు సద్వినియోగపరుచుకోవాలని కోరారు. క్రీడాకారులకు అన్ని రకాల సౌకర్యాలు సమకూర్చినట్లు ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ఖో - ఖో సంఘం కార్యనిర్వాహక కార్యదర్శి శ్రీనివాస్ యాదవ్, శిక్షణ శిబిరం ఇంచార్జ్ వినోద్ కుమార్, సందీప్ గౌడ్, సోమేశ్ యాదవ్, రఘు వర్ధన్ గౌడ్, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృషి

**మున్సిపాలిటీల అభివృద్ధికి ప్రత్యేక నిధులు**

**అలియాబాద్, మూడు చింతలపల్లి మున్సిపాలిటీలకు 30 కోట్లు మంజూరు: మేడ్చల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బొమ్మలపల్లి నర్సిములు యాదవ్**

**శామీర్ పేట, మేజర్ న్యూస్ (అక్టోబర్ 27):** రాష్ట్రంలో అభివృద్ధి పనులను వేగవంతం చేసేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారని మేడ్చల్ మార్కెట్ కమిటీ చైర్మన్ బొమ్మలపల్లి నర్సిములు యాదవ్ అన్నారు.సోమవారం శామీర్ పేట ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.... నూతన మున్సిపాలిటీల అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక నిధిలో నుంచి నిధులు మంజూరు అయ్యాయని అందులో భాగంగా నూతన మున్సిపాలిటీలుగా ఏర్పడిన మూడుచింతల పల్లి, అలియాబాద్ లకు ఒక్కో మున్సిపాలిటీకి ప్రత్యేకంగా రూ.15 కోట్ల నిధులు మంజూరు చేశారు అని అన్నారు. మరింత అభివృద్ధి కోసం మేడ్చల్ నియోజకవర్గం కాంగ్రెస్ ఇంచార్జ్ వజ్రేష్ యాదవ్ ప్రత్యేకంగా మరో 10 కోట్ల రూపాయల నిధులు అదనంగా కేటాయించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి లేఖ ద్వారా తెలియజేశారన్నారు. కేటాయించిన నిధులతో మున్సిపాలిటీ లోని నెలకొన్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని అన్నారు.

అర్హులైన నిరుపేదలకు ఇందిరమ్మ ఇల్లు కేటాయించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ఇప్పటికే మున్సిపాలిటీలలో పూర్తయిన ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశాలు కూడా చేసుకోవడం జరిగింది అన్నారు.




ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో మున్సిపాలిటీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయకేతనం ఎగరవేయడం కాయమే అని అన్నారు .

కార్యక్రమంలో అలియాబాద్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుంకి రమేష్, మూడు చింతలపల్లి మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దోసకాయల వెంకటేష్, మాజీ వైస్ ఎంపీపీ మంద శ్రీనివాస్ రెడ్డి, ఏం సి డైరెక్టర్ తుంకి బిక్షపతి, కాంగ్రెస్ నాయకులు గుర్రం బస్వా రెడ్డి, ముద్దం సంజీవరెడ్డి, తూము వేణు గోపాల్, బాలకృష్ణ చారి, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# పెద్దేముల్ ప్రజావాణీలో... మూడు శాఖల అధికారులే దిక్కు

**పెద్దేముల్,మేజర్ న్యూస్ (ఆక్టోబర్ 27)ః** ప్రతి సోమవారం మండల కేంద్రంలో జరుగు ప్రజా వాణీ కార్యక్రమానికి అన్ని శాఖల అధికారులు హజరు కావాలని జిల్లా కలెక్టర్ ఆదేశాలున్నా , మండలంలో మూడు , నాలుగు శాఖల అధికారులు తప్ప మిగిత శాఖల అధికారులు అసలుకే రావటం లేదు. ముఖ్యంగా రెవెన్యూ, విద్యుత్, వైద్య, వ్యవసాయ , ఇరిగేషన్, ఆర్అండ్‌బీ ,విధ్య, అటవి శాఖతో పాటు పలు శాఖల అధికారులు జాడ లేకుండా పోయారు. సోమవారం జరిగిన ప్రజా వాణిలో మండల పరిషత్ ,ఉపాధి హమి, మండల సమైఖ్య అధికారులు తప్ప ఎవరు హజరు కాకా పోవడంతో ప్రజా వాణీ కళ తప్పింది. కాగ రెవెన్యూ శాఖ అధికారులతో పాటు పలు శాఖల అధికారులు నామ మాత్రంగా అప్పు డప్పుడు హజరవుతున్నారని పలు గ్రామాల ప్రజలు అంటున్నారు. పలు సమస్యలపై పిర్యాదులు చేయాలన్నా ఆయా శాఖల అధికారులు లేనిది ఎవరికి పిర్యాదు చేయాలని పలు గ్రామాల ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ప్రజావాణీ ప్రారంభం నుండి ఇప్పటి వరకు పిర్యాదులు వచ్చిన ఏ ఒక్క సమస్య కూడ పరిష్కారం కావడం లేదని నాగులపల్లి, పెద్దేముల్, మంబాపూర్, ఇందూరు, తట్టెపల్లి, అడ్కిచెర్ల, మన్‌సాన్‌పల్లితో పాటు పలు గ్రామాల రైతులు అంటున్నారు. కాగ ఇప్పటి వరకు విద్యుత్‌తో పాటు పెంక్షన్‌లపై పిర్యాదులు చేసిన నేటి వరకు ఒక్కటి అమలు




కాలేదన్న ఆరోపనలు వినబడుతున్నాయి. ముఖ్యంగా పంట పోలాల్లో విద్యుత్ వైర్లు వ్రేలాడటం, ట్రాన్స్‌ఫార్మర్‌ల వద్ద ఫీజులు సక్రమంగా లేక కరెంటు కట్ కావడంతో పాటు పలు సమస్యలతో రైతులు ఇబ్బందులు పడుతున్న తమ గోడు ఎవరికి చెప్పాలని రైతులు అంటున్నారు. ఇప్పటికైన ఉన్నతాధికారులు స్పందించి ప్రజా వాణీ కార్యక్రమంలో అన్ని శాఖల అధికారులు పాల్గోనేలా చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు. సోమవారం జరిగిన ప్రజా వాణీ కార్యక్రమంలో ఇన్‌చార్జీ ఎంపీడీఓ రతన్‌సింగ్, ఉపాధి హమి టెక్నికల్ అసిస్టేంట్ విజయకుమార్, మహిళ సమైఖ్య సీసీ మాణిక్‌రెడ్డిలు పాల్గోన్నారు.

# విద్యాసంస్థలను కొడంగల్‌లోనే ఏర్పాటు చేయాలి

## ఎంపీ డీకే.అరుణకు జేఏసీ నాయకుల వినతి

**కొడంగల్, మేజర్‌న్యూస్ (అక్టోబరు 27):** మెడికల్ కళాశాల, ఇంటిగ్రేటేడ్ గురుకులాలను కొడంగల్‌లోనే ఏర్పాటు చేయాలని కొడంగల్ అభివృద్ధి, పరిరక్షణ ఐక్య కార్యాచరణ కమిటీ నాయకులు జీ.సురేశ్‌కుమార్, ఎరన్‌పల్లి శ్రీనివాస్ తదితరులు కోరారు. కొడంగల్ మండలం అప్పాయిపల్లికి మంజూరైన మెడికల్ కళాశాల, పాత కొడంగల్‌లో ఇంటిగ్రేటేడ్ గురుకులాలను ఇతర ప్రాంతాలకు తరలిస్తున్నారని, కొడంగల్‌లోనే ఏర్పాటయ్యే విధంగా చూడాలని సోమవారం బీజేపీ సీనియర్ నాయకుడు పూనంచంద్‌లాహోటి ఆధ్వర్యంలో మహబూబ్‌నగర్ ఎంపీ డీకే.అరుణకు వినతి పత్రం అందించారు. ఇప్పటికే అన్నీ రంగాల్లో వెనకబాటును ఎదుర్కొంటున్న కొడంగల్‌కు మంజూర్ చేసిన విద్యాసంస్థలను ఇతర ప్రాంతాలకు తరలించడంతో మరింత వెనకబాటుకు గురవుతుందన్నారు. ఇందుకు స్పందించిన ఎంపీ డీకే.అరుణ వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్‌జైన్‌తో ఫోన్ ద్వారా మాట్లాడారు. మెడికల్ కళాశాల ఏర్పాటు చేస్తామని రైతుల భూములు సేకరించి ఇతర ప్రాంతాలకు తరలించడం సరైంది కాదన్నారు. మెడికల్ కళాశాలకు అనుసంధానంగా కొడంగల్ ప్రభుత్వాసుపత్రిని 220 పడకలుగా ఏర్పాటు చేసి ఇతర ప్రాంతాలకు ఎందుకు తరలిస్తున్నారన్నారు. ప్రతిపాదిత ప్రాంతంలోనే కళాశాలను ఏర్పాటు చేసే విధంగా చూడాలని



కలెక్టర్‌కు ఎంపీ డీకే.అరుణ వివరించినట్లు జేఏసీ నాయకులు తెలిపారు. మెడికల్ కళాశాల అప్పాయిపల్లిలోనే ఏర్పాటు చేసే విధంగా కృషి చేస్తానని ఎంపీ హామీ ఇచ్చినట్లు వారు తెలిపారు. అదే విధంగా కొడంగల్‌లో తహసీల్దార్ రాంబాబుకు జేఏసీ నాయకులు వినతి పత్రం అందించారు. విద్యాసంస్థల తరలింపు సరైంది కాదని, ఈ విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని కోరారు. మెడికల్ కళాశాల, ఇంటిగ్రేటేడ్ గురుకులాలతో పాటు మరిన్ని విద్యాసంస్థల ఏర్పాటుతో కొడంగల్‌ను ఎడ్యుకేషన్ హబ్‌గా ఏర్పాటు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో కార్తీక సోమవార పూజలు

**కుల్కచర్ల, మేజర్ న్యూస్ (అక్టోబర్ 27):** పరమశివుడికి అత్యంత ప్రీతిపాత్రమైన కార్తీకమాసం మొదటి సోమవారాన్ని పురస్కరించుకొని కుల్కచర్ల మండల కేంద్రంలోని శ్రీ ఓంకారేశ్వర స్వామి ఆలయంలో భక్తులతో కిక్కిరిసిపోయాయి. మహిళలు పెద్దఎత్తున ఆలయాల్లో కార్తీకదీపాలు వెలగించి ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించి ముక్కంటిని దర్శించుకున్నారు. కుల్కచర్ల గ్రామానికి చెందిన నీరటి ఆంజనేయులు కుటుంబం స్వామి వారికి రుద్రాభిషేకాలు, పంచామృతాభిషేకాలు, అర్చనలు, ప్రత్యేక అలంకరణలు, తదితర పూజాది కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు కాశీనాథ్,



మణికంఠ భక్తులు సంతోష్ గౌడ్, రాఘవ్, సంజీవ్, సతీష్, అభిలాష్, మహిళా భక్తులు భాగ్యమ్మ, సుశీల, మొగులమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాపాలనలో పారదర్శకతకు నిదర్శనం

- **కలెక్టర్ మను చౌదరి, అదనపు కలెక్టర్ రాధిక గుప్తా ఆధ్వర్యంలో ఎక్సైజ్ షాపుల కేటాయింపు విజయవంతం**

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (అక్టోబర్,27):** మేడ్చల్ జిల్లా ఫీర్జాదిగూడలోని ఫలనీ కన్వెన్షన్ సెంటర్‌లో మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాకు చెందిన మేడ్చల్, మల్కాజిగిరి యూనిట్లలో మొత్తం 206 ఎక్సైజ్ షాపుల కేటాయింపు కార్యక్రమం సోమవారం పారదర్శకంగా జరిగింది. మేడ్చల్ ఎక్సైజ్ యూనిట్ పరిధి లోని 118 వైన్స్ షాపులకు గాను జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరి ఆధ్వర్యంలో డ్రా నిర్వహించగా, మల్కాజిగిరి యూనిట్ పరిధిలోని 88 వైన్స్ షాపులకు గాను అదనపు కలెక్టర్ రాధిక గుప్తా ఆధ్వర్యంలో డ్రా చేపట్టారు. అర్హులైన దరఖాస్తుదారులకు డ్రా విధానంలో షాపుల కేటాయింపులు పూర్తి చేయబడ్డాయి. మొత్తం కార్యక్రమం అధికారుల సమక్షంలో పూర్తి పారదర్శకతతో సాగింది. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ దశరథ, అసిస్టెంట్ కమిషనర్ కిషన్, మల్కాజిగిరి ఎక్సైజ్ సూపరింటెండెంట్ నవీన్ కుమార్, మేడ్చల్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ ఎస్.కె. ఫయిజ్ యుద్దీన్ తదితర ఎక్సైజ్ అధికారులు, సిబ్బంది పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేశారు. అధికారులు మాట్లాడుతూ, ..“షాపుల కేటాయింపులో పూర్తి పారదర్శకత పాటించాము. ఎటువంటి ఫిర్యాదులు రాకుండా చర్యలు తీసుకున్నాము,” అని తెలిపారు.







# పేదల ఆరోగ్య భద్రతకు సీఎం రేవంత్ భరోసా..

**మేడ్చల్ మార్కెట్ కమిటీ చైర్మన్ బొమ్మలపల్లి నర్సింహులు యాదవ్**

**శామీర్ పేట, మేజర్ న్యూస్ (అక్టోబర్,27):** పేదల ఆరోగ్య భద్రతకు సీఎం రేవంత్ రెడ్డి భరోసా ఇస్తున్నారని మేడ్చల్ మార్కెట్ కమిటీ చైర్మన్ బొమ్మలపల్లి నర్సింలు యాదవ్ అన్నారు. తూము కుంట మున్సిపాలిటీ బాబా గూడ గ్రామానికి చెందిన సింగిరెడ్డి రమణమ్మ కి రూ. 60 వేలు, అలియాబాద్ మున్సిపాలిటీ యాడారం గ్రామానికి చెందిన సత్యనారాయణకు రూ. 47,500/- వేల ముఖ్యమంత్రి సహాయనిధి నుండి మంజూరైన చెక్కులను సోమవారం లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,ప్రతి పేద కుటుంబానికి ఆర్థిక సహాయం అందించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో అలియాబాద్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుంకి రమేష్, మూడు చింతలపల్లి మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దోసకాయల వెంకటేష్, మాజీ వైస్ ఎంపీపీ మంద శ్రీనివాస్ రెడ్డి, ఏఎంసీ డైరెక్టర్ తుంకి బిక్షపతి, నాయకులు గుర్రం బస్వ రెడ్డి, ముద్దం సంజీవరెడ్డి, తూము వేణు గోపాల్, యాదగిరి, బాలకృష్ణ చారి, లబ్ధిదారులు పాల్గొన్నారు.






## సిసి కెమెరాల ఏర్పాటుకు విరాళం అంద చేసిన ముదిరాజ్ మండల అధ్యక్షులు మేకల గోవర్ధన్ ముదిరాజ్

**దోమ, మేజర్ న్యూస్ (అక్టోబర్ 27)ః** దోమ మండల పరిధిలో ని ఐనపూర్ గ్రామానికి చెందినముదిరాజ్ మండల అధ్యక్షులు మేకల గోవర్ధన్ ముదిరాజ్. తనవంతు సహాయంగా 3000 రూపాయలు డొనేషన్ చేయడం జరిగింది. గ్రామాలలో సిసి కెమెరా ఏర్పాటు చేయడం వల్ల నేరాలు అరికట్టే అవకాశం ఉందని దోమ ఎస్ఐ వసంత్ జాదవ్ అన్నారు. మండల పరిధిలో అయినాపూరు గ్రామంలో ఆదివారం ఎస్సై వసంత్ జాదవ్ అధ్వర్యంలో సిసి కెమెరాల ఏర్పాటుపై గ్రామ ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ ఒక్క సీసీ కెమెరా 100 మంది పోలీసులతో సమానమని మెరుగుపడతాయిఅన్ని తెలిపారు.అలాగే రోడ్డు ప్రమాదాలు దొంగతనాలు నివారణకు ప్రమాదాల్లో జరిగిన సమయంలో నిందితులను గుర్తించడానికి సహకరిస్తాయని తెలిపారు.

